

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 | 14 పేజీలు


# అభివృద్ధికి ఆమడ దూరంలో పల్లెలు



సూర్య కోనరావుపేట

- ఎక్కడ సమస్యలు అక్కడే..
- ప్రత్యేక పాలన'కు 12 నెలలు
- సర్పంచ్‌లు లేక వెలవెలబోతున్న గ్రామాలు
- నిధుల్లేక కుంటుపడుతున్న అభివృద్ధి
- పట్టించుకోని ఇంచార్జిలు
- నలిగిపోతున్న కార్యదర్శులు




గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించి 12 నెలలు అవుతుంది. గ్రామ పంచాయ తీల్లో సర్పంచ్ లు కనిపించకపోవడంతో గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. గ్రామపంచాయతీ పాలకవర్గాలు లేకపోవడంతో ప్రభుత్వాలు పంచాయ తీలకు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయి. ప్రత్యేకాధి కారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తుండటంతో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గ్రామ పంచాయతీ లకు వచ్చిన ప్రత్యేక అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరి స్తున్నారు. దీనితో సమస్యలు వెక్కిరిస్తున్నాయి. 2లో..

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విధులకు సిద్ధంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలకు శిక్షణ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణపై కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు ముఖ్యపాత్ర పోషి స్తారని అన్నారు. అందువల్ల (మిగతా 2లో)




### అధికారులు సమన్వయంతో పని చేసి

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

అధికారులందరూ సమన్వయంతో పనిచేసే ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లోధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి (మిగతా 2లో)



### సర్వేలో సమాచారం ఇవ్వనీ వారు సమాచారం ఇవ్వడానికి

## మరొక అవకాశం మాత్రమే

### - రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ఫిబ్రవరి 16 నుండి 28వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా ఎవరైతే సర్వేలో మిస్సయ్యారో ..సర్వేలో సమాచారం ఇవ్వలేధో వారు సమాచారం ఇవ్వడానికి మరొక అవకాశం ఇవ్వడం జరిగిందనీ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ లోని జిల్లా కాంగ్రెస్ కార్యాల యంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...దేశంలోనే అన్ని రాష్ట్రాల కు మార్గదర్శకత్వం వహించే విధంగా రోల్ మోడల్ గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగి ని పంపి ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు కోటి 12 లక్షల కుటుంబాల్లో సమాచారం స్వచ్ఛం దంగా ఇచ్చారు అని అన్నారు.150 కుటుంబాలకు సర్వేలో సమాచారం ఇవ్వనీ వారు సమాచారం ఇవ్వడానికి మరొక అవకాశం మాత్రమే ఒక గ్రూపింగ్ గా చేయడం జరిగిందనీ...పదిమంది ఎన్యూమరేటర్లకు ఒక పరిశీలకుడిని పెట్టి మండల స్థాయి రాష్ట్రస్థాయి లో ఈ ప్రక్రియ కొనసాగిందనీ స్పష్టం చేశారు. చాలా పకడ్బందీగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అటు సిఎస్ ఇతర ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఈ ప్రక్రియనంత సజావుగా, ట్రాన్స్పరెంట్ గా జరిగేలా చర్యలు తీసుకోవ డం జరిగిందనీ..దాదాపు 3.1 శాతం లో కొంత మంది తమ సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్త చేయడం జరిగిందనీ వారికి కూడా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని అన్నారు. కొంత మంది బిఆర్ఎస్ నేతలు రీ సర్వే జరుగుతుంది అంటున్నారనీ (మిగతా 2లో)

# అభివృద్ధికి ఆమడ దూరంలో పల్లెలు

**సూర్య కోనరావుపేట**

వేములవాడ నియోజకవర్గంలోనికోనరావుపేట మండలంలో 28 గ్రామాలు ఉండగా, ఇంచార్జి పాలనతో గ్రామపంచాయతీల్లో సమస్యలు తిష్టవేశాయి. గతేడాది ఫిబ్రవరి 1వ తేదీన పంచాయతీ పాలకవర్గాల గడువుముగిసింది.2వ తేదీన గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. మండలాలు, గ్రామాలకు దాదాపు గెజిటెడ్ అధికారులనే ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఏడాదిగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండటంతో గ్రామాల అభివృద్ధి కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో సమస్యలు పేరుకుపోయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత డిసెంబర్ వరకు ఇంటి పన్నుల వసూళ్లతోనే పంచాయతీలపరిపాలన కొనసాగింది. కార్మికుల వేతనాలు సైతం పన్నుల వసూళ్లతోనే చెల్లించారు. జనవరి నుంచి ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తోంది. పన్నుల రూపంలో వచ్చిన నిధులతోనే జీపీల్లోని పారిశుధ్య పనులు, క్లోరినేషన్,వీధిలైట్లు. ఇతర పనులు చేస్తున్నారు.

### పట్టించుకోని ఇంచార్జిలు

ఇంచార్జి అధికారులు పంచాయతీ బాధ్యతలను స్వీకరించిన జీపీలను పట్టించుకోవడం వ్యక్తమవుతున్నాయి. ఒక్క రోజు కూడా గ్రామాలను తనిఖీ చేయలేదనే గుసగుస వినిపిస్తోంది. గ్రామాల స్థితిగతులు, అభివృద్ధి. పన్నుల వసూలు లాంటి వ్యవహారాలను పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి పంచాయతీ ఎన్నిక ఏర్పాట్లనైనా సరిగా చేస్తారో..? లేదో..?వేచి చూడాలి.

### ఎన్నికలు ఎప్పుడో...

గ్రామ పంచాయతీ ఎన్నికలునిర్వహించే అవకాశాలు ఇప్పుడప్పుడు కనిపించడం లేదు. ఐదేండ్ల కోసారి ప్రభుత్వం గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలకవర్గాల గడువకు ముందే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. పంచాయతీ పాలక వర్గాల గడువు ముగింపునకు రెండు నెలల ముందే రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది. దీంతో అప్పటికప్పుడు జీపీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని తాత్కాలికంగా వాయిదా వేసి ప్రభుత్వం, ప్రత్యేకాధికారులను నియమించింది. 6నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా మరోనెలలపాటు ప్రత్యేక పాలనను పొడిగించింది. ప్రస్తుతం ఏడాది పూర్తయి ఇటీవలే ప్రభుత్వం నుంచి జీపీ ఎన్నికలపై స్పష్టత వచ్చింది. మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల పాలన గతేడాది జూలైలో ముగిసింది.గ్రామాల్లో ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రత్యేకాధికారుల నిర్లక్ష్యం మూలంగా అందకుండా పోతున్నాయని విమర్శిస్తున్నారు. రూ. కోట్లలో బకాయిలు గ్రామ పంచాయతీలకు సుమారురూ. కోట్లలో బకాయిలు పెండింగ్లో ఉన్నాయి.

గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధిలైట్లు, తాగునీటి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు, పారిశుధ్య పనుల లాంటి పనులను కార్యదర్శులు,మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు చేపట్టారు.ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుఅవుతాయనే ఆశతో గ్రామాల్లో పనులు చేయగా ఏడాది దాటినా నేటికీ వారికి బిల్లుల చెల్లింపు జరగలేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు వడ్డీకి తీసుకొచ్చిగ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే ఇప్పటి వరకు బిల్లులు.రాలేదని వాపో తున్నారు. ప్రభుత్వం. తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు.

### ఆశావహుల ఎదురుచూపు

జీపీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ఏర్పాట్లకు యంత్రాంగం సన్నద్ధమై ఉంది. ఇప్పటికే ఓటర్ల తుది జాబితా ప్రకటించి బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. సర్పంచ్ అభ్యర్థుల గుర్తులను సైతం కేటాయించి బ్యాలెట్ పేపర్లను ముద్రించారు. ఫిబ్రవరి చివరి వారంలోపు ఎన్నికలు ఉంటాయని భావిస్తున్నప్పటికీ బీసీ రిజర్వేషన్లపై ఇంకా స్పష్టత రాకపోవడంతో ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నట్లు సమాచారం. మార్చి, ఏప్రిల్ నెలలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ఉండటంతో ఎన్నికలను ప్రభుత్వం మే నెలలో నిర్వహిస్తారని చర్చించుకుంటున్నారు. జీపీ ఎన్నికల ముందే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## కుష్టి వ్యాధి పై అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్.**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గురువారం కుష్టి వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్ ఎన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కుష్టి వ్యాధి పై విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఏఎన్ఎం సరోజన, ఆశా కార్యకర్త శారద, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
KOMALLA PUSHPA D/O RAJI REDDY MALLADI (Old name) H.No.3-16, Guniparthy (V) Kamalpoor (M) Hanmakonda (Dist).505102, T.S. here by declare that I have changed my name KOMALLA PUSHPAMMA w/o ADI REDDY KOMALLA (New name) for all purpose.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విధులకు సిద్ధంగా ఉండాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉంటుందని అన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కర దీపికను రిటర్నింగ్ అధికారులు తప్పనిసరిగా చదవాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్నత అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పార్టీ గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ విధానం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు దేవి శ్రీనివాస్, టీ.సంపత్, ఆర్.రవీందర్, పరశురాం శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిపిఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## సర్వేలో సమాచారం ఇవ్వని వారు సమాచారం ఇవ్వడానికి మరొక అవకాశం మాత్రమే

*(మొదటి పేజీ తరువాయి)*

ఇది రీ సర్వే కాదని అన్నారు.మార్చ్ మొదటి వారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి... క్యాబినెట్ సమావేశ ం తర్వాత ప్రత్యేక శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ 42 శాతం స్థానిక సంస్థల్లో, విద్యా, ఉపాధి అవకాశాల్లో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని సంకల్ప ంతో చట్టబద్ధత తెచ్చే కార్యాచరణ తీసుకున్నాం అని దీనికి అందరూ సహకరించాలి అని అన్నారు. ఏదైనా కార్యక్రమంలో పాల్గొంటే మాట్లా డడానికి హక్కు ఉంటుందనీ బిఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం ఎవరు కూడా ఈ సర్వేలో పాల్గొనకుండా దానిని విమర్శలకు పరిమితం చేస్తున్నారనీ అన్నారు. వారి మానసిక స్థితి బలహీన వర్గాలను ఏ విధంగా అణిచివేయాలని స్పష్టంగా కనిపిస్తుందనీ..మీకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి అని అన్నారు.ఎక్కడెక్కడ మిస్సయ్యారో ప్రజలంద రికీ మీ పార్టీ తరపున సర్వేలో పాల్గొనాలని విజ్ఞప్తి చేయండనీ..గత సర్వేలో మిస్ అయిన వారు మీ సమాచారాన్ని ఇవ్వండి తెలంగాణ జనాభా లెక్కల్లో పౌర సభ్యుల్లో సభ్యులుగా ఉండి అవకాశాన్ని కోల్పోకుండా ఉండండి అన్నారు .బీజేపీ వ్యాపారస్తుల పార్టీ వారికి కుల గణన జరగడం ఇష్టం లేదనీ..వారికి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదనీ వారికి జనాభా కి అనుగుణంగా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదనీ అందుకే వాళ్ళు వాళ్ళ ప్రభుత్వం పక్షాన సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా శాసనసభలో సభ అభిప్రాయంతో పాటు తీర్మానాన్ని ప్రవేశపెడతాం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడం వల్ల కేంద్రం నుండి నిధులు రావో ఆ నిధులను కూడా తెలంగాణ ప్రభుత్వం భరించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలగాకుండా చూడాలని ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది ..కుల సంఘాలు బీసీ సంఘాలు మేధావులు రిటైర్డ్ ఐఏఎస్ ప్రొఫెసర్లు విజ్ఞప్తి చేస్తున్న ఈరోజు చారిత్రాత్మక నిర్ణయం జరిగింది.. నిర్ణయం అమలు అయ్యేదాకా మీరంతా వెంట ఉండి అన్ని రాజకీయ పార్టీల దగ్గర ఉండి ఈ కార్యక్రమం సజావుగా అమలు వెంట ఉండాలని అయ్యేలా కోరుతున్న సర్వేలో పాల్గొనేవారు అందరూ సర్వేలో పాల్గొనే విధంగా బీసీ సంఘాలు ప్రేరేపితం చేసే విధంగా చర్యలు ఉండాలి .బీజేపీ బిఆర్ఎస్ బలహీన వర్గాలపైన చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లు చేసి చట్టబద్ధత చేసి కేంద్రానికి పంపిస్తాం ..మీరు మీ పారదర్శకత నిరూపించుకోండి అన్నారు. తెలంగాణలో 56% బీసీలు ఉన్నారు 46% రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తాం .కులగణన లో తెలంగాణ రోల్ మోడల్ గా దేశ మొత్తం ప్రభావితం చేస్తాం..మౌనంగా ఉండి బీసీల ఆగ్రహానికి లోను కాకుండా ఉండాలని కోరుతున్నా అని అన్నారు

## అధికారులు సమన్వయంతో పని చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి.

*(మొదటి పేజీ తరువాయి)*

దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. మార్చి 10 వ తేదీ నుంచి 12 రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారు లకు ఆదేశించారు. రవాణాశాఖ తరపున భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలనుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ఎండ వేడిమి కారణంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిరి , చలివేంద్రా లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులని ఆదేశించారు. బ్రహ్మోత్స వాలకు కేటాయించిన సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వ యంతో పని చేసే విధంగా ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చూసుకోవాలని అన్నా రు. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహిం చేందుకు అన్ని చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. భక్తులకు 12 రోజుల పాటు ఉచిత అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ వో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డి.ఎస్.పి రఘు చందర్, ఈవో శ్రీనివాస్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని దువ్వాస్ బాంక్విట్ హాల్ లో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వేములవాడ నియోజక వర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వూట్కూరి నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూపట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ను భారీ మెజారిటీతో గెలిపి ంచా లని కోరారు.అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లో సంవత్సర కాలంలో జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డిఎస్సీ జరిగిందని, మళ్ళీ గత పదేళ్లుగా డిఎస్సీ వేయలేదన్నారు. మళ్ళీ కాంగ్రెస్ వచ్చాక డిఎస్సీ వేశామని, పదేళ్లలో 55 వేల ఉద్యోగా గాలు ఇవ్వలేదు, కానీ కాంగ్రెస్ వచ్చాక పది నెలల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మా ప్రభుత్వంకి ప్రతిపక్ష మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు కృతజ్ఞతలు చెబుతున్నారన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు అయిపోగానే రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయని, ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్గా భావించి రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు ఫైనల్ గా భావించాలన్నారు.ఎన్నికల్లో గ్రామాల్లోని పట్టభద్రులను ప్రసన్నం చేసుకొని ఎమ్మెల్సీ గెలుపు కోసం తోడ్పాటు అందిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు ఈజీగా ఉంటుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు స్పెషల్ డెవలప్మెంట్ కింద పది కోట్లు ఇవ్వడం జరుగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీమీ ప్రాంతాల్లో గెలుపొందేలా ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేయాలన్నారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యాసంస్థల ద్వారా ఎంతమందికి సేవ చేస్తున్నారని, చాలామంది పేద ప్రజలకు పాఠశాల



కళాశాలలో ఫీజులు విషయంలో రాయితీ కల్పించారన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బట్టి పరిపాలన కొనసాగుతుందని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని ఎంపీపీ, జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరుగుతుందని, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఏ విధంగా భాగస్వాములు అయ్యారో అదేవిధంగా, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలి

**- డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి - రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై గురువారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీపీఓ, నోడల్ అధికారి శేషాద్రి మాట్లాడారు. ఎన్నికల నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ (కర దీపిక)ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ఏ సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు.



నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఆర్ఓలు 194, మంది ఏఆర్ఓలు 75 మంది, ఎంపీడీవోలు, ఎంపీఓలు శిక్షణకు హాజరయ్యారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లాలో మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. శిక్షణ తరగతుల్లో డీఎల్ పీఓ నరేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**

పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. సిఐటియు ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు తరలివచ్చి ధర్నాలో పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికుల వేతనాలు గత జూలై నుండి పెండింగులో ఉన్నాయని వెంటనే చెల్లించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జీపీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు సుధాకర్, జీపీ యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేసిన రాజన్న




సిరిసిల్ల జిల్లాలోని కార్మికుల వేతనాలు గత జూలై నుండి పెండింగ్ లో ఉన్నాయని, 15 రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పెండింగ్ వేతనాల కోసం నిధులు విడుదల చేసిన కేవలం డిసెంబర్ నెల వేతనాలు మాత్రమే కార్మికులకు అందించారని అన్నారు. జూలై నుండి నవంబర్ వరకు వేతనాలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని పంచాయతీ కార్యదర్శులను అడిగితే మేము చెక్కులు బ్యాంకులో వేశామని, ఎస్ టి ఓలో అడిగితే మేము చెక్కులు క్లియర్ చేశామని పెండింగ్లో ఏమీ లేదని అధికారులు అంటున్నారని వారన్నారు. మండల పరిషత్ అధికారులను అడిగిన, జిల్లా ఇంచార్జ్ పంచాయతీ అధికారిని అడిగితే జిల్లాలో ఎక్కడ వేతనాలు పెండింగ్ లో లేవని తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలో కూడా నిధులు పెండింగ్ లో లేవని, ఒక్క రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, జీపీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య, మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, లోకిని శ్రీనివాస్, నారపురం నర్సయ్య, అక్కల అంజయ్య గౌడ్, సందెల మహేష్, రాజశేఖర్, అనిల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 న గాలిపెల్లిలో ఉచిత మెగా నరాల వైద్య శిబిరం ఏర్పాటు

**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని గాలిపెల్లి గ్రామంలో శ్రీ ధన్వి న్యూరో సూపర్ స్పెషాల్టీ చైతన్యపురి కరీంనగర్ ఆసుపత్రి వైద్యులు, గాలిపల్లి గ్రామ వాస్తవ్యులు తాటికొండ అనీల్ కుమార్ ఉచిత మెగా నరాల వైద్య శిబిరం నిర్వహించ తలపెట్టినట్లు గురువారం ప్రకటన తెలిపారు. 16 న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరంలో లభించు సేవలు బిపి, కొలస్ట్రాల్, షుగర్, (బయోతేసిమెట్రి నరాల పరీక్ష) ఫ్రీ కనసల్ట్ ఫీజు, పక్ష వాతం, మూర్ఛ వ్యాధి, తలనొప్పి, వెన్ను పూస, నడుమునొప్పి, తిమ్మిర్లు, హారికాళ్ళ మంటలుతో పాటు వ్యాధిని బట్టి చికిత్సలు చేసి ఉచిత మందులు ఇవ్వబడునని డాక్టర్ అనీల్ కుమార్ తాటికొండ ఏండి న్యూరో ఫిజిష్యన్ తెలిపారు. అవకాశాన్ని మండల ప్రజలు, గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా కళ్యాణ్ కుమార్

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షుడిగా గుండెల్లి కళ్యాణ్ కుమార్‌ను ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు మాట్లాడుతూ బుధవారం రోజు సిరిసిల్లలో జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. గుండెల్లి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ ఎస్ఎఫ్ఐ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, సహాయ కార్యదర్శి సంజన, కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, మణిదీప్, దీపక్, రాబిన్సన్, అశ్విని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడుగా లాయక్ పాష ఎన్నికపై హర్షం

**- యువ చైతన్య దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం**

**సూర్య వేములవాడ**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్ - 143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా ఎన్నికపై యువ చైతన్య దీపం ఫౌండేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గురువారం యువ చైతన్య దీపం ఫౌండేషన్ చైర్మన్ శేఖర్ సేనాపతి ఆధ్వర్యంలో లాయక్ పాషాను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు



తెలిపారు. ఇటీవలే జరిగిన టియుడబ్ల్యూజే ఎన్నికలలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా లాయక్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికవడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రజాక్, పట్టణ ఇంచార్జ్ మహమ్మద్ కలీం, సభ్యులు మహమ్మద్ యాసీన్, మహమ్మద్ అక్బర్ పాషా, కాసర్ల భాస్కర్ పాల్గొన్నారు.

## విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల పట్టణంలోని బాలికల హైస్కూల్లో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో లీగల్ హెడ్ క్లినిక్‌ను సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్ ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హై స్కూల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మనోన్యాయ లీగల్ హెడ్ క్లినిక్ ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎవరికైనా న్యాయ సలహాలు కావాలంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలన్నారు. స్త్రీల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాలు, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం, తదితర చట్టాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చింతోజ్ భాస్కర్, వేణు, పాఠశాల హెచ్ఎం శారద, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజీమ్**

**సూర్య చందుర్తి**



చదువుతోపాటు యువకులు క్రీడల్లో రాణించాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్ అన్నారు. గురువారం చందుర్తి జనతా గ్యారేజ్ వర్క్ షాప్ వద్ద. జూనియర్ వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాల వైపు దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలపై ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని తెలిపారు. గ్రామీణ క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాల కళాశాలల్లో పీఈటీలను నియమించి క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్స్ క్రీడాకారులు నిఖిల్, ప్రమేష్ రాఘవ, ప్రవీణ్, శివ, సన్నీ, అభిషేక్, సాయి చరణ్, మనోజ్, ఇర్ఫాన్, మహేష్, జహీర్, గణేష్, భావేష్, యుగంధర్, శ్రీశాంత్, శ్రీ వర్ధన్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి దుకాణాల సముదాయం, వినియోగంలోకి తేవాలి

**- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**

**- గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్మించిన దుకాణాల సముదాయం, పబ్లిక్ టాయిలెట్స్‌ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ స్థానిక ప్రజలతో గురువారం ఎంపీ డీవో రాజేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్థసారథి శర్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులతో దాదాపు రూ.19.55 లక్షలతో నాలుగు వ్యాపార దుకాణాలు పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏడాది క్రితం నిర్మించి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారని, 7 నెలల క్రితం దుకాణ సముదాయం అద్దెకివ్వడానికి టెండర్ వేసి, మూడు నెలల అడ్వాన్స్ తీసుకొని యజమానులకు ఇవ్వడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి దుకాణ సముదాయం పబ్లిక్ టాయిలెట్స్ వినియోగంలోకి తీసుకురావాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, గాంధీ, కృష్ణ కాంత్ యాదవ్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో బాలునికి తీవ్ర గాయాలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన చల్ల శ్రీ వర్ధన్(2) ఇందిరమ్మ కాలనీలో ఉన్న తన బంధువుల ఇంటికి వచ్చి, బయట ఆడుతుండగా అతనిపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఇది గమనించిన స్థానికులు కుక్కలను వెళ్లగొట్టారు. బాలుడని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ హామీలు నెరవేర్చాకే ఓట్లు అడగాలి

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ హామీలు నెరవేర్చాకే ఓట్లు అడగాలని బిజెపి నాయకులు అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్- ఆదిలాబాద్ -మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి మద్దతుగా వారితో కలిసి జగిత్యాల పట్టణంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సింది అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాత మాత్రమే పట్ట భద్రులను ఓట్లు అడగాలి. నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని 56 వేలు ప్రతి నిరుద్యోగి ఖాతాలో వేసిన తర్వాతనే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని కేవలం ఒక్కట ప్రకటించి అది కూడా ఇవ్వని కాంగ్రెస్ చిత్తశుద్ధిని ఉద్యోగులు చీదరించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ మంత్రి ప్రాజెక్ట్ ల గురించి మాట్లాడుతున్నారని 14



నెలలు కనీసం ఒక్క ప్రాజెక్ట్ గురించి నోరెత్తని ఈ కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ రైతులను మోసం చేస్తుందన్నారు. కాలేజీల్లో ఫీజు రియంబర్స్మెంట్ లేక యాజమాన్యాలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ అభ్యర్థి స్వతహాగా కాలేజీలు నడుపుతున్నాడని ఈ విషయంలో నిరుమేదపకపోవటం విద్యార్థుల పట్ల ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. విద్యావంతులు, నిరుద్యోగులు మేధావులు ఆశీర్వదించి మండలికి పంపించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల జగిత్యాల ఇన్చార్జి బోగ శ్రావణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేధావులు, పట్టభద్రులు అందరినీ విస్మరించిందని, కేంద్రంలో మోదీ ప్రభుత్వంను ప్రజలంతా ఆదరిస్తున్నారని యువత నిరుద్యోగుల్లో బీజేపీ పై ఆదరణ రోజు రోజుకు పెరుగుతుందన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో పెద్ద ఎత్తున బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ వస్తుందని జగిత్యాల బీజేపీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదా శివం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, సిరికొండ రాజన్న, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు ఇట్నేని రమేష్, జిల్లా కోశాధికారి దశ రథ్ రెడ్డి, జగిత్యాల పట్టణ మహిళా మోర్చా అధ్య క్షురాలు దూరిశెట్టి మమత, జగిత్యాల్ టౌన్ ఇంచార్జ్ మ్యాదరి అశోక్, జగి త్యాల పట్టణ మాజీ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, జున్ను రాజేందర్, సింగం పద్మ, పవన్ సింగ్, కొక్కుల గణేష్, మేడిపల్లి పుష్పారెడ్డి, చెన్నెడి మధురిమ, జున్ను సంతోష్, కా శెట్టి తిరుపతి, మంజు, ఇట్యాల రాము, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## నలంద హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ వేడుకలు

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల నలంద హైస్కూల్లో గురువారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను నివేదికలను ప్రదర్శన బోర్డులను తిలకించి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా వారి ప్రతిభను కనబరచడం జరిగిందని ఇలాంటి సైన్స్ ఫెయిర్‌ల వల్ల విద్యార్థులను సృజనాత్మకతను బయటకు తీయవచ్చునని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శిం చిన విషయం పరిశోధన సమయంలో విద్యా ర్థులు కృషి చేసిన అంశాలను కలిగి ఉంటుంది



ఇది పరిశోధనల పనుల పరిధిని ఒక ప్రయో గంలో జరిగిన సంఘటన వివరాలను చూపుతోందన్నారు ఇంత చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసిన నలంద పాఠశాల యజమా న్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల పట్టణ శివారు ప్రాంతాలు జగిత్యాల రోడ్డులో పాలిటెక్నిక్ కళాశాల మెట్పల్లి రోడ్డులో వెటర్నరీ కళాశాల ఉండడం కోరుట్ల పట్టణానికి తలమాని కమన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సిం హారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ,పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడేపు మధు, శీలం వేణుగోపాల్, ఏంబేరి నాగభూషణం, కరుణాకర్ రావు, సైదు గంగాధర్, సోగ్రాభి, ఎడ్ల రమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా,చిట్యాల లక్ష్మీనారా యణ, తెడ్డు విజయ్, రాజు, తునికి సాయి, ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా ల నాయకులు, కార్యకర్తలు,నలంద పాఠశాల నిర్వాహకులు నాగేంద్ర కుమార్, పద్మ, ఉపాధ్యా యునిఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లను మతంతో ముడి పెట్టవద్దు

**- ప్రభుత్వ విప్ అడ్లూరి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

రిజర్వేషన్లను మతంతో ముడి పెట్టవద్దని ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.



గురువారం జగిత్యాలలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కులగణనలో వివరాలు ఇవ్వని వారికి మరో అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ రిజర్వేషన్లు మతంతో ముడిపెడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడకుండా బిసిలకు 42 శాతం కల్పించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కులగణన సర్వే చేశామన్నారు. ప్రభుత్వం చేసిన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనక వారి వివరాలు ఇవ్వలేదని, వారి వివరాలు నమోదు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి మరో అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీమన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, దుర్గయ్య, కమటాల శ్రీనివాస్, గుంటి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు వినియోగానికి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాట్లు

**సూర్య పెగడపల్లి**

రానున్న వేసవి కాలంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా పెరిగే విద్యుత్ వినియోగానికీ అనుగుణంగా విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యుత్ ఏ డి ఈ వరుణ్ కుమార్ పేర్కొన్నారు.



ఈ మేరకు గురువారం మండలంలోని పెగడపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో అదనపు ట్రాన్స్ఫార్మర్లు బిగించారు. పెగడపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న నామాపూర్, మ్యాకవెంకయ్య పల్లి,రాజారాంపల్లి, ఎల్లాపూర్, ల్యాగలమర్రి గ్రామాలలో వేసవికాలంలో అదనపు విద్యుత్తు కొరకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించినట్లు ఏ డి ఈ తెలిపారు. ఈ ట్రాన్స్ఫార్మర్ల బిగింపుతో వేసవిలో ఎలాంటి లో వోల్టేజ్ కరెంటు రాకుండా ఈ ట్రాన్స్ఫార్మర్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇండ్లలో, వ్యవసాయ రంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ వెంకట్ రెడ్డి, లైన్ మెన్‌లు శేఖర్ రెడ్డి, శంకర్,అసిస్టెంట్ లైన్ మెన్ ఆనంద్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల పోలింగ్ బూతుల జాబితా విడుదల

**సూర్య పెగడపల్లి**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ లో భాగంగా మండలంలోని పద మూడు ఎంపీటీసీ



స్థానాల పోలింగ్ బూతుల ముసాయిదా జాబితాను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఎంపీఓ మహేందర్ తో కలిసి విడుదల చేశారు. ఈ ముసాయిదా జాబితా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకులతో విడుదల చేసిన జాబితా పై సమస్యలపై, అభ్యంతరాలపై ఎంపిడిఓ ప్రత్యేక సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామాలలో గల పదమూడు ఎంపీటీసీ స్థానాలకు 68 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ బూతుల ముసాయిదా జాబితా లిస్టును అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అందజేశారు. ఈ జాబితా పై రాజకీయ నాయకులతో చర్చ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలి అన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు చాట్ల విజయ్ భాస్కర్,లోక మల్లా రెడ్డి,గంగుల కొమురెల్లి,ఇరుగురాల భూమేశ్వర్, నక్క గంగాధర్, కొత్తూరు శంకర్, అన్నేమల్ల కాంతయ్య, కొత్తూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ దేవాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రత్యేక పూజలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని స్థానిక భక్త మార్కండేయ దేవాలయంలో 49వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో బిజెపి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం



ఇంచార్జ్ బోగ శ్రావణి గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఆకుపత్తిని శ్రీనివాస్, బోగ రాజ కుమార్, గాధాస్ రాజేందర్, సాంబార్ కళావతి, మ్యాకల లక్ష్మి పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో చందోలి గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్ ప్రారంభించగా భారీ స్పందన లభించిన విషయం తెలిసిందే. ఈ కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు శిబిరానికి రాగా 180 మందిని పరీక్షించగా 49 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. వీరిలో 43 మందికి కంటి వైద్యులు ఆపరేషన్ నిర్వహించగా విజయవంతంగా పూర్తయింది. వీరినిలయన్స్ క్లబ్,రేకుర్తి కంటి ఆసుపత్రి వారు తిరిగి అదే గ్రామానికి గురువారం బస్సులో పేషంట్లను తీసుకువచ్చి దింపారు. కంటి ఆపరేషన్ చేయించుకున్న వారు గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్లు విజయవంతం కావడం పట్ల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి సాయిని నరహరి వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు ముసుకు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మెన కుమార్,కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి సాతాల సత్యనారాయణ, రీజనల్ చైర్మన్ తాడూరు సత్యనారాయణ, బొల్లం రమేష్, చంద్రశేఖర్, సట్ట సురేష్, ఇంకా మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, బాల భక్తుల కిషన్, మాజీ ఎంపిటిసి చింతం అశోక్, ఓరుగంటి అశోక్ రావు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025


# మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి కృషి

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి లోని ఫారెన్ మసీదులో ఏర్పాటు చేసిన ముస్లింల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.





పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామ శివారులో 1072 సర్వే నంబర్ లో ఖబ్రస్తాన్ (స్మశానవాటిక)కోసం రెండెకరాల భూమి కేటాయించినట్లు తెలిపారు.గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం షాది ఖానా, ఖబ్రస్తాన్ (స్మశానవాటిక), బైపాస్ రోడ్డు, బస్సు డిపో మంజూరు చేయించడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. షాది ఖానా కోసం 15 గుంటల స్థలం, డిగ్రీ కళాశాల నిర్మాణానికి సైతం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మత పెద్దలు, ముస్లిం మైనారిటీ నాయకులు ఎమ్మెల్యేను పూల మాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్నా భాయ్, ఎంఎ హై జావిద్, ఎం ఏ ఖలీల్, ఆరిఫ్, సయ్యద్ మస్రత్, షాకీర్, ఎంఎ మొయిద్,ఇంతియాజ్ ఖాన్,అంజద్ అలీ, ఎండి నాజీమ్,షేక్ అజ్గర్ ఎండి సాజిత్ ఎండి మసూద్ ఎండి కాజా పాషా, అస్లాం, ఎండి ముస్తాక్, జహీర్ అబ్బు, రహీముద్దీన్,సర్వర్, మిరాజ్,నదీమ్,ముక్తి ఇస్తే ఖాన్, ఇమ్రాన్ సాహెబ్ ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అధికారిక సమాచారం లేకపోవడం ద్వారానే కుల గణన

## - అధికారంలో ఉండగా బీసీలను, దళితులను గేటు బయట ఉంచిన బీఆర్ఎస్
## - రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

దేశంలో బలహీన వర్గాలకు సంబంధించిన అధికారిక సమాచారం ఇప్పటివరకు అందుబాటులో లేకపోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలహీన వర్గాల గణన చేపట్టడం జరిగిందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు సంబంధించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చెయ్యాలనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందని వివరించారు. 1931 తర్వాత భారతదేశంలో బలహీన వర్గాల గణన జరగలేదని, జాతీయ జనాభా లెక్కల నివేదికలో బలహీన వర్గాల వివరాలు చేర్చబడలేదనే వాస్తవ విషయాలను ఆ రాజకీయ పార్టీల నాయకులు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. బీసీలను, దళితులను బహిష్కరించిన బీఆర్ఎస్ పార్టీ, వారు అధికారంలో ఉన్న సమయంలో ఆ సామాజిక వర్గాలను గేటు బయట ఉంచిన చరిత్ర కలిగిన వారు ఇప్పుడు వారిపై వల్లమాలిన ప్రేమను కనబరచడం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన చేపట్టడం, సంబంధిత అంశాలపై శాసనసభలో చర్చ చేపట్టి చట్టబద్ధత కల్పించడం పై సాక్షాత్తు నిండు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ జీవితంలో ఇవి మర్చిపోలేని ఘట్టాలని, ఈ రెండు చారిత్రాత్మకమైన నిర్ణయాలతో తన జన్మ ధన్యమైనట్టుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి ప్రకటించడం గొప్ప విషయం అని అన్నారు. బీసీలకు బంగారు భవిష్యత్తును తీసుకురావాలని ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ కులగణనపై చేస్తున్న ప్రచారాలు, ఆరోపణలు పూర్తిగా వాస్తవ దూరమని, బీసీలను ఎస్సీలను బహిష్కరించిన దొరల పార్టీ బీఆర్ఎస్ అనేది ప్రజలకు తెలుసనని అన్నారు. బిజెపి అగ్రవర్ణాల పార్టీ అని మతాన్ని కేవలం పెంచి పోషించడానికి మాత్రమే ఆ పార్టీ ఉంది అని, బహుజనుల రాజ్యం కావాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాజ్ ఠాగూర్ తేల్చి చెప్పారు. రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి విషయంలో ఎవరిని ఆరోపణలు చేసిన తన దృష్టి అంతా కూడా ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై మాత్రమే ఉంటుందని, తాను చేపట్టబోయే అభివృద్ధి పనులే ఆరోపణలకు త్వరలో సమాధానాలు చెపుతాయని అన్నారు. ఇంకా కుల గణనలో పాల్గొని దొరలకు, అధికారులు వచ్చిన సమయంలో అందుబాటులో లేని సామాన్య ప్రజలకు మరో మారు అవకాశం తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని, త్వరలోనే ఇంకా మిగిలి ఉన్న వారి వివరాలను సేకరించి పూర్తిస్థాయిలో కుల గణన నివేదికను ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు అయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో తాజా మాజీ నగర మేయర్ బంగి అనిల్ కుమార్, మాజీ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, కొలిపాక సుజాత, పాతపల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని, ఎండి. సన ఫక్రుద్దీన్, తాళ్ళపెల్లి యుగేందర్, గట్ల రమేష్, ఎండీ.ముస్తఫా, ధూళికట్ట సతీష్, పెండ్యాల మహేష్, మహిళా నాయకురాలు బూర కనక లక్ష్మి తదితరులతో పాటు తాజా మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మరో 4 పోలింగ్ స్టేషన్‌లు పెంచాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం, కమాన్ పూర్ గ్రామాలలో ఓటర్లు అధికంగా ఉన్నందున కమాన్ పూర్‌లో మరో 2, గుండారంలో మరో 2 పోలింగ్ స్టేషన్‌లను పెంచాలని కమాన్ పూర్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ వినతి పత్రాన్ని అందించడం జరిగింది. పోలింగ్ స్టేషన్ పరిధిలో 700కు పైగా ఓటర్లు ఉంటే ఓట్లు వేసే క్రమంలో సమయం ఎక్కువగా పడుతుంది. కావున మరో 4 పోలింగ్ స్టేషన్‌లు పెంచితే ఓటర్లకు త్వరగా ఓటు వేసేందుకు అవకాశం కల్పిం చవచ్చు అని మల్లారపు అరుణ్ పేర్కొన్నారు.

# 15న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఈ నెల 15న జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ పోటీలను పెద్దపల్లి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గుజ్జుల కరుణాకర్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు ఒరిజినల్ ఆధార్ కార్డుతో హాజరుకావాలని సూచించారు. పోటీలలో పాల్గొనే బాలురు 55 కేజీల బరువు, బాలికలు 55 కేజీల బరువు ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 20వ తేదీ నుంచి 23 వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని అన్నారు.

# కొత్త సంఘాల ఏర్పాటుతో పేద మహిళలలకు ఆర్థిక అభివృద్ధి కల్పించాలి

## - మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో కొత్త సంఘాల ఏర్పాటుతో పేద మహిళలకు ఆర్థిక అభివృద్ధి కల్పించాలని మంథని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ పేర్కొన్నారు. మంథని పట్టణ సమాఖ్య పరిధిలో ఉన్న స్వశక్తి సంఘాలకు స్త్రీనిధి ఋణాలు తక్కువ వడ్డీకి ఇవ్వటం జరుగుతుందని ఈ ఋణసదుపాయాలు ప్రతి మహిళా వినియోగించుకోవాలని శ్రీనిధి ఆర్ఎం దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్ హెచ్ జి బకాయిలను తక్షణం వంద శాతం రికవరీ పూర్తిచేయాలని సూచించినారు. మున్సిపల్ పరిధిలోని తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి, 18 సంవత్సరములు పై బడిన ప్రతి మహిళలను గుర్తించి స్వశక్తి సంఘాల వల్ల కలుగు ప్రయోజనాలను వివరరిస్తూ అవగాహన కల్పించి, కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలనీ మెప్మా అర్పిలతో మరియు మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశమును నిర్వహించారు. ఈ కార్యక్రమములో డి ఎం సి సతీష్ బాబు, మంథని మున్సిపల్ కమ్యునిటి ఆర్గనైజర్ బందం లావణ్య, శ్రీనిధి మేనేజర్ శోభ, ఎస్ ఎల్ ఎఫ్ ఆర్ పి లు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో గా పూర్ణచందర్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ అధికారిగా ఏ. పూర్ణచందర్ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీరాంపూర్‌లో పనిచేసిన ఎంపీడీవో రామ్మోహన్ చారి పాలకుర్తి మండల ఎంపీడీవోగా బదిలీ కాగా పూర్ణచందర్ రావు కాల్వ శ్రీరాంపూర్ నూతన ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాగా పూర్ణచందర్ రావు గతంలో మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి మండల నాయకులకు, ప్రజలకు సుపరిచితుడు. శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో గతంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ఎంపీడీవోగా శ్రీరాంపూర్‌కు బదిలీపై రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అగ్నివీర్ యువశక్తి -2025 కి దరఖాస్తు చేసుకోండి

## - పోలీస్ స్టేషన్‌లో సంప్రదించండి - ఎస్ఐ పెట్టం చంద్ర కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



అగ్నివీర్ యువశక్తి -2025కి దరఖాస్తు చేసుకోవాలని రామగిరి ఎస్.ఐ పెట్టం చంద్ర కుమార్ కోరారు. పెద్దపల్లి జిల్లాలోని అభ్యర్థులకు ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అగ్నిపథ్, అగ్నివీర్ కొరకై ఉచిత శిక్షణ, ఫ్రీ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ అవకాశం ఉందని అన్నారు. ఆర్మీలో చేరాలనుకునే యువతను అగ్నివీరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఈ శిక్షణలో పాల్గొనే అభ్యర్థి వయసు 17 సంవత్సరాల 6 నెలల నుండి 21 సంవత్సరాల మధ్య ఉండాలి. 20-02-2004 నుండి 20-8-2007 జన్మించి ఉండాలి. 35 శాతం మార్కులతో కనీసం పదో తరగతి పాసై ఉండాలి. అభ్యర్థి యొక్క కనీస ఎత్తు 166 సెంటిమీటర్లుగా, శరీర బరువు 55 kgsగా ఉండాలి. 10వ తరగతి మెమో జిరాక్స్, 4పాస్‌పోర్ట్ సైజు తాజా ఫోటోలు, తండ్రి, తల్లి మొబైల్ నంబర్లు,అభ్యర్థి పెద్దపల్లి జిల్లా వాస్తవ్యులై మాత్రమే ఉండాలి. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు మీ గ్రామ పంచాయతీ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ,మండలంలోని సబ్ ఇన్స్పెక్టర్‌ను సంప్రదించగలరు.

# పురుగుల మందు తాగి వృద్ధురాలు ఆత్మహత్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాత్ పల్లి గ్రామానికి చెందిన బొజ్జం రాజమ్మ (75) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఎస్ వెంకటేష్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం బొజ్జం రాజమ్మ వృద్ధురాలు కావడంతో గత కొన్ని రోజులుగా జీవితం పై విరక్తి చెంది బాధపడుతుండేది. కాగా గురువారం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం శ్రీరాంపూర్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. మృతురాలు మనవడు మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# సింగరేణిలో మస్టర్ పడి బయట తిరిగే సంస్కృతి పోవాలి

**- భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచండి - నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లాలి**

**- సింగరేణి సీఅండ్ఎండి ఎన్. బలరామ్**

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న ఉద్యోగులు మస్టర్ పడి బయట తిరిగే సంస్కృతి పోవాలని, అది మంచి సంస్కృతి కాదని, మస్టర్ పడి పోతున్న వారు ఎవరైనా.. ఏ పార్టీ వారైనా... వారి వివరాలతో కూడిన జాబితాను తయారుచేసి తనకు అందించాలని ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ అధికారులను ఆదేశించారు. కార్మిక చైతన్య యాత్రలో భాగంగా గురువారం ఆయన రామగుండం రీజియన్ లోని పలు బొగ్గు గనులను సందర్శించగా సీ అండ్ ఎండీ బలరామ్‌తో మధుర క్షణాలను కార్మికులు సెల్ఫీలు తీసుకోవడం కనిపించింది. జీడీకే-11 ఇంక్లైన్ గనిని సందర్శించిన ఆయన భూ గర్భ గనులను లాభాలకు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. యంత్రాల పని గంటలను పెంచాలన్న సీఎండీ అన్ని విభాగాల్లో మహిళా శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి కాలరీస్‌లో నూతనంగా డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.వి. సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు తో కలిసి సీఅండ్ఎండి జిడికె-11 ఇంక్లైన్, జిడికె-ఓపెన్ కాస్ట్-5 గనులలో ఉద్యోగులతో ముఖా-ముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



సీఅండ్ఎండి బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా, ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ముఖ్యంగా భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనలో ముందుండి కృషి చేయాలని, సూపర్వైజర్లు, మైనింగ్ సిబ్బంది, కోల్ కట్టర్, సపోర్ట్ మెన్, వివిధ క్యాటగిరిలలో పనిచేస్తున్న ఉద్యోగులతో ఆయన ముఖాముఖీ మాట్లాడి వారికి కావలసిన అవసరాలు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జిడికె-11 ఇంక్లైన్ గనిలో, జిడికె ఓపెన్ కాస్ట్-5 ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు చైర్మన్‌తో మాట్లాడు తూ వివిధ రకాల యంత్రాలు, విడిభాగాలు బాగా చాలాకాలం నాటివని, వీటి ద్వారా అనుకున్న సమయంలో పనులు చేయలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. నూతన యంత్రాలను తీసుకు రావడం ద్వారా పనులు మరింతగా త్వరగా పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని పలువురు ఉద్యోగులు సూచించారు. వెంటనే స్పందించిన చైర్మన్ యంత్రాల పనితీరుకు సంబంధించిన విషయంలో వాటి స్థితిగతులను తెలుసుకునేందుకు వెంటనే ఒక కమిటీ వేసి నివేదికను తనకు సమర్పించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. భూగర్భ గనుల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత దిశగా పని చేయాలనీ, తప్పనిసరిగా గని యొక్క నిర్దేశిత వార్షిక లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. సీఅండ్ఎండి బలరాం ఆర్జీ-1 జిఎం ఆఫీస్ ఎదుట నూతనంగా ప్రారంభించిన అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి ఘటించారు. రామగుండం ఏరియా- జనరల్ మేనేజర్ డీ.లలిత్ కుమార్ అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమాల్లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, రక్షణ జియం కె.హెచ్. ఎన్.గుప్త, క్వాలిటి జియం డి.బైద్య ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఓసి-5 ప్రాజెక్టు ఆఫీసర్ కె.చంద్రశేఖర్, ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు డి.వి.రావు, అంజనేయ ప్రసాద్, ఆంజనేయులు, వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, మేనేజర్లు రమేష్ బాబు, అనిల్ గబాలే, బి.మల్లేష్, గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు కె.స్వామీ, మడ్డి ఎల్లయ్య, అరెల్లి పోషం,సీనియర్ పివో హన్మంతరావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి పార్వేట్ ఉత్సవం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రోజు స్వామివారి పార్వేట్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో పార్వేట్ ఉత్సవం స్వామి వారి వేటకు వెళ్లడం వేట కార్యక్రమం నిర్వహించడం అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. పురాతన కాలంలో స్వామివారు వేటకు వెళ్లే క్రమంలో కొండ ప్రాంతాలలో తిరుగుతున్న సమయంలో చెంచులక్ష్మి ని చూడటం జరుగుతుందని చెంచులక్ష్మిని వివాహమాడాలని నిశ్చయించుకొని వెళ్లడంతో చెంచు జాతి పెద్దలు స్వామివారిని మామూలు మనిషిగా అనుకోని కొన్ని షరతులు పెట్టడం జరుగుతుందట, వచ్చినవారు సాక్షాత్తు నం॑సింహస్వామి వారు కాదని సాధారణ మానవుడని వారి ఆచారం ప్రకారం స్వామివారికి కొన్ని షరతులు పెడతారు షరతూల ప్రకారం స్వామివారు చెట్టులు ఎక్కాలి, గుట్టలు ఎక్కాలి, పులిని వేటాడి సంహరించాలి షరతులు నెగ్గితేనే చెంచులక్ష్మి వివాహ మార్టానికి అర్హులని ఆదేశిస్తారు. వారి షరతుల ప్రకారం పులిని వేటాడి సంహరించి చెంచులక్ష్మి వివాహమారుతారు. వారి సంప్రదాయ పద్ధతిలో వివాహం చేసుకొని స్వామివారు గుట్టపైకి రావటం జరుగుతుంది. వివాహం చేసుకున్న షర్టులలో భాగంగా చెట్టు పైనున్న తేనెను తీసుకొని రావటం అత్యంత లోతులో ఉన్న చేపను వేటాడటం క్రూర మృగాలను వేటాడటం అందులో భాగాలు. ఈ స్వామివారి వేట కార్యక్రమాన్ని సంతోష్ ఆచార్యులు, చిన్న సంతోష్ ఆచార్యుల, మధు కుమార్ ఆచార్యులు, సంజయ్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అత్యంత వైభవంగా నిత్య శోభగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వెంకటేష్, రఘు, గ్రామాల ప్రజలు మాజీ ప్రజ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం

**- 36 మంది విశిష్ట వయోధిక మహిళలకు సన్మానాలు**

**సూర్య జగిత్యాల**

తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కందునూరి అనసూర్య, దేవేంద్రమ్మ, బాలక్ష్మి, బోబ్బాటి కరుణ, ఏ.విజయ లక్ష్మి, సంధ్య, అనసూయ, హేమలత, ప్రభావతి, తదితర 36 మంది విశిష్ట వయో ధిక మహిళలను తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,



అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా పట్టు శాలువాలతో,మెమోంటో లతో సన్మానించారు. మహిళల హక్కులు,భాధ్యతలు అంశంపై, వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లంవిజయ్, పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావ్, కె.సత్యనారాయణ, నాయకులు దిండిగాల విట్టల్, గడ్డం మారుతి,కుంటాల కిషన్, కొక్కుల నారాయణ,వేముల దేవరాజం, ఉప్పుగల్ల మురలీధర్, దేవేందర్ రావు,ఎం.డి. యూసూఫ్,ఎక్బాల్, కొండాపూర్ యాకూబ్ హుస్సేన్, దేవేందర్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మహిళా ప్రతినిధులు కరుణ,బైరి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో, తాహసిల్దార్‌లకు హార్థిక శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ నూతన ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు స్వీకరించిన పూర్ణ చందర్ రావు, ఇటీవల కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్‌గా భాధ్యతలు చేపట్టిన పి జగదీశ్వర్ రావులను మాజీ ఎంపీపీ బాలే మల్లేశ్వరి సమ్మయ్య, పందిళ్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నమనేని దేవేందర్ రావు తోపాటు గంగారం కాంగ్రెస్ నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అధికారులకు బొకే అందించి శాలువాలతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట గంగారం మాజీ ఉపసర్పంచ్ ముష్కే రవి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కు మధుకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు అనుముల రాజిరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రానవేన రామస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు నోముల కిరణ్, సీనియర్ పాత్రికేయులు బాలే శివప్రసాద్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 న జిల్లా స్థాయి బాల - బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్స్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘము ఆదేశానుసారం పెద్దపల్లి జిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికలు ఈ నెల 15న జూనియర్ కాలేజ్ గ్రౌండ్ పెద్దపెల్లి యందు (ఉదయం 9 గంటల 30 నిమిహలకు రిపోర్ట్ చేయగ లరని) ఉదయం 10 గంటలకు ఎంపిక పోటీలు ప్రారంభిస్తారని జిల్లా కబడ్డీ సంఘము అధ్యక్షులు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శంకర్, ప్రెసిడెంట్ ధర్మయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఎంపికయినా జట్లు ఈ నెల 20 నుండి 23 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు బరువు బాలికలు 55 కిలోల లోపు, బాలురులు 55 కిలోల లోపు బరువు ఉండాలని ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా ఒరిజినల్ పదవ తరగతి మెమో గాని తీసుకొని, 16 సంవత్సరాలలోపు అనగా తేదీ 01-04-2009లోపు జన్మించి ఉండాలని తెలిపారు.జిల్లాలో వున్నా క్రీడాకారులు అందరూ తమ తమ క్రీడాకారులను అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

## ఎస్సారెస్పీ కెనాల్ లో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

**సూర్య ఎలిగెడు**

ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకి వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పొన్నం కనుకమ్మ (78) దాదాపు మూడు సంవత్సరాల నుండి మతిస్థిమితం సరిగా లేక గ్రామంలో తిరుగుతూ ఉండేది. మృతురాలి భర్త 30 సంవత్సరాల క్రితం మరణించారు.ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వెంట తిరుగుతూ అందులో దూకింది. ఈ ఘటనను గమనించిన స్థానికులు కెనాల్‌లో దూకి రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే కనుకమ్మ మృతి చెందింది.మృతురాలికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతురాలి కుమారుడు పొన్నం మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు.

## స్పీడ్ బ్రేకర్లు తొలగించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి వినతి పత్రం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ పక్కనే హైవే ఉన్నం దున హైవేపై స్పీడ్ బ్రేకర్లు పోసినందున గ్రామములో చాల పెద్ద శబ్దలు వస్తున్నవి. రాత్రిలో పిల్ల లకు, పెద్దలకు నిద్ర పట్టడము లేదు.విచారణ జరిపి తొలగించాగలరు, రోడ్ పోసి పోయునారు,ఇరు పక్కల మట్టి పోయలేదు, సైడ్ డ్రైనేజీ కూడా ఉంది,బస్సులు దిగే వారికీ ఎక్కే వారికీ చాలా ఇబ్బందిగా ఉన్నది విచారణ జరిపి చర్య తీసుకోగలరని వెంకట్రావుపల్లి గ్రామ ప్రజలు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపెల్లి కృష్ణ మూర్తి గౌడ్ - రజిత దంపతుల కుమారుడు అఖిల్ గౌడ్ - తేజస్వినిల వివాహం ఇటీవల జరగగా గురువారం మడిపల్లి గ్రామంలోని వారి స్వగృహంలో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, ఎగ్గెటి సదానందం, మ్యాకమల్ల అశోక్, చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశరామ్ రావు, మడిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు వొల్లాల భాస్కర్ గౌడ్, పర్లపెల్లి నాగరాజు, ఎక్కేటి మధుసూదన్ రెడ్డి, రామిడి సూర్యతేజ రెడ్డి, భోగ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెషనల్ కోర్సులతో

# కామర్స్ విద్యార్థులకు అపార ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

డిగ్రీతోపాటు సీఏ, సీఎంఏ, సీఎస్ వంటి ప్రొఫెషనల్ కోర్సులను పూర్తి చేసిన కామర్స్ విద్యార్థులకు ప్రస్తుత వ్యాపార, పారిశ్రామిక రంగాలలో అత్యున్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని మస్కట్ లోని మ్యాజిస్ టెక్నాలజి సర్వీసెస్ సంస్థకు చెందిన కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్ (సీఎంఏ) ప్రభాకర్ తెలిపారు. స్థానిక ఎస్ఆర్ఆర్ అటానమస్ కళాశాలలోని కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం వారు ఏర్పాటు చేసిన కెరియర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామర్స్ మరియు బీబీఏ విద్యార్థులు డిగ్రీతోపాటు చార్టెడ్ అకౌంటెన్సీ, కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్స్, కంపెనీ సెక్రటరీస్ వంటి ప్రొఫెషనల్ కోర్సులను అధ్యయనం చేయవచ్చని, ఈ కోర్సులను పూర్తి చేసిన వారికి




భారతదేశంతో పాటు ఇతర దేశాలలో మంచి వేతనంతో కూడిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సీఏ, సీఎంఏ, సీఎస్ కోర్సుల లో ప్రవేశం సిలబస్ పరీక్ష విధానం కోర్స్ ఫీజు ఇతర అంశాలను విద్యార్థులకు వివరించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య కే రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సారార్ ఆర్ కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారి చాప్టర్ కలదని దీనిని డిగ్రీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు కామర్స్ విభాగాధిపతి టి రాజయ్య, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం. మల్లారెడ్డి మాట్లాడుతూ వ్యాపార పారిశ్రామిక సంస్థలు పెరుగుతున్న తరుణంలో ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి అధిక డిమాండ్ కలదని ఇట్టి అవకాశాన్ని కామర్స్, బీబీఏ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్ శ్రీ టి రాజయ్య, టీజీసీజీటీఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి ఐక్యూఏసి సమన్వయకర్త హర్జోత్ కౌర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి కామర్స్ అధ్యాపకులు డాక్టర్ ఆర్ రామకృష్ణ డాక్టర్ బూర్ల నరేష్ డాక్టర్ కే అర్జున్, శిరీష, అరవింద్ నర్సింహ మల్లేశం రాములు, రాజు, విద్య పూర్ణచందర్ అభిలాష్ నాగరాజు శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

# శేఖర్ రావుకే ట్రస్మా సంపూర్ణ మద్దతు

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావు కే తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు హుజురాబాద్ మండల ట్రస్మా అధ్యక్షులు వకుళాభరణం వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన హుజురాబాద్లో విలేకరులతో మాట్లాడుతూ బడ్జెట్ స్కూళ్ల ప్రయోజనం కోసం పోరాటం చేసే ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావుకే తెలంగాణలోని అన్ని ప్రైవేటు పాఠశాలల ఉద్యోగులు తమ మద్దతిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రయోజనాల కోసం పాటుపడే వ్యక్తి యాదగిరి శేఖర్ రావు అని అన్నారు. రాబోయే కాలంలో ప్రైవేట్ పాఠశాలల ప్రయోజనాల కోసం, అందులో పని చేసే ఉపాధ్యాయుల హక్కుల కోసం పాటుపడే వ్యక్తి శేఖర్ రావు అని అన్నారు.



ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు, భీమా సౌకర్యం కల్పించే విషయంలో ప్రభుత్వంతో పోరాడి సాధించే శక్తి ఆయనకే ఉందని అన్నారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులందరికి 25 కిలోల బియ్యం, రెండువేల రూపాయలు ప్రభుత్వం నుండి ఇప్పించిన ఘనత ఆయనదేనని అన్నారు. కార్పొరేట్ శక్తుల నుండి విద్యా వ్యవస్థను కాపాడడానికి యాదగిరి శేఖర్ రావు చేస్తున్న కృషికి రాష్ట్రంలో ఉన్న బడ్జెట్ స్కూలు అన్ని మద్దతు ఇస్తున్నాయని అన్నారు. బడ్జెట్ స్కూలు బతికితే అందులో పని చేసే ఎంతో మంది నిరుద్యోగ ఉపాధ్యాయులకు లాభం జరుగుతుందని, పేద, మధ్య తరగతి తల్లిదండ్రులకు సైతం తక్కువ ధరలో చదువులు లభిస్తాయని అన్నారు. అందుకే ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల యజమానులు అన్ని పాఠశాలలను తిరిగి స్వచ్ఛందంగా యాదగిరి శేఖర్ రావు గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి పొరెడ్డి రవీందర్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్, కోశాధికారి దాసరి కోటేశ్వర్, జిల్లా నాయకులు మాడిశెట్టి ప్రసాద్, విన్సెంట్ జార్జి, ఏనుగు మహిపాల్ రెడ్డి, గోపాల్, వెంగళరావు, తిరుపతి యాదవ్, విజయ్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ అటానమస్ కళాశాల డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ అటానమస్ కళాశాల డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, శాతవాహన యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీరంగ ప్రసాద్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకుల బృందంతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ బీఎస్సీ హానర్స్ బీసీఏ బీబీఏ మొదలైన కోర్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి సెమిస్టర్లో 1346 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 521 మంది విద్యార్థులు అనగా 38.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు exambranch.com వెబ్సైట్లో తమ ఫలితాలను చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు టి కరుణాకర్, డాక్టర్ ఎం మల్లారెడ్డి, టీజీసిటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కదారు సురేందర్ రెడ్డి, అకాడమిక్ సమన్వయకర్తలు టీ రాజయ్య, ఏ శంకరయ్య, డాక్టర్ కట్ల వేణు, అటానమస్ సమన్వయకర్త డాక్టర్ వంగల శ్రీనివాస్, ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ హర్జోత్ కౌర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



# నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించనున్న కార్తీక పిల్లల హాస్పిటల్

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలోని కార్తిక పిల్లల హాస్పిటల్ డాక్టర్ నీరుమల్ల అరవింద్ తండ్రి లేని, నిరుపేద వైశ్య పిల్లలకు 12 సంవత్సరాల వరకు ఉచితంగా ఓపి కన్సల్టేషన్, పరిమితమైన మందులు ఉచితంగా అందించనున్నారు. సహృదయంతో నిరుపేద ఆర్యవైశ్య పిల్లలకు కోసం వైద్యులు అరవింద్ ముందుకు రావడం గొప్ప విషయం, సంతోషకరమని ఆర్యవైశ్య నేతలు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు జిల్లా జగదీష్,పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి,వాసవి కపుల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుద్దాల వెంకటేష్,ఆర్సి పాత రాధా కిషన్, వేణుగోపాల్ పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికంటి భాగ్యలక్ష్మి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్ ఉన్నారు.

# వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన న్యాయసహాధికార సంస్థ కార్యదర్శి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ సందర్శించి అనాథ వృద్ధుల తో ముచ్చటించారు.వారి ఈ యొక్క ఆరోగ్య స్థితిగతులను, నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకి పండ్ల పంపిణీ చేశారు. ఎప్పుడైనా ఎటువంటి న్యాయసహాయానికైనా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థని సంప్రదించవలసిందిగా నిర్వాహకులని కోరారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

**- శాతవాహన యూనివర్సిటీ వాకర్సను ఓటు అభ్యర్థించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.స్థానిక నాయకులతో కలిసి ఉదయం శాతవాహన యూనివర్సిటీలో వాకర్సను ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజన్ ఉన్న నేత అని ఉద్యోగాల కల్పన విషయంలో గాని ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం గాని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించే నాయకుడని అన్నారు. ఇప్పటికే ఒక్క సంవత్సరంలో యాభై ఆరు వేల ఉద్యోగాలు భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ఓటు వేయాల్సిందిగా ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్,మల్లికార్జున్,అస్తపురం తిరుమల,ఊరడి లత,రజిత రెడ్డి,జ్యోతి రెడ్డి,మహాలక్ష్మి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జక్కుల, మల్లేశం, సుదర్శన్, నర్సింగం, శ్యాం సుందర్, మ్యాకల నర్సయ్య, అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టౌన్-8 సెక్షన్‌లో విద్యుత్ నియంత్రికల ఏర్పాటు

**సూర్య, కరీంనగర్ టౌన్**

రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని టౌన్-1 సబ్ డివిజన్ పరిధిలో టౌన్-8 సెక్షన్‌లో డివిజనల్ ఇంజినీర్ జంపాల రాజం 5 ట్రాన్స్ ఫార్మర్ (315కేవీ,250కేవీ,160కేవీ,100కేవీ,63కేవీ)లను ఛార్జ్ చేసినారు.ఒకే రోజు 5 ట్రాన్స్ ఫార్మర్ లను యుద్ధ ప్రాతిపదికన చేసినందుకు టౌన్-8 ఏఈ ఫ సి అహ్మద్, వారి విద్యుత్ సిబ్బందిని డివిజనల్ ఇంజినీర్ ప్రత్యేకంగా అభినందించారు.

# పలువురికి మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలోని 17వ వార్డులో పలువురికి గురువారం మిషన్ భగీరథ నల్ల కలెక్షన్లు తాజా, మాజీ కౌన్సిలర్ ఇప్పించారు. గత కొంత కాలంగా భగీరథ నల్ల కలెక్షన్ కోసం ఎదురుచూస్తున్న పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే సాయి రెడ్డి ఇంటి ఏరియాలోని పలువురికి అధికారుల సహాయంతో మాజీ కౌన్సిలర్ ఏర్పాటు చేయించారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తమకు మిషన్ భగీరథ కలెక్షన్లు ఇప్పించడం పట్ల మాజీ కౌన్సిలర్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి

**సూర్య, వీణవంక**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ తీగ తగిలి ఎద్దు మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన దాట్ల మల్లయ్య ఇటీవల రూ. 70,000/- వెచ్చించి వ్యవసాయం కోసం ఎద్దును కొనుగోలు చేశారు. గురువారం తన పొలం వద్ద ఆ ఎద్దును మేతకు వదలగా సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద గడ్డిమేస్తూ విద్యుత్ తీగలు తగిలి సంఘటన స్థలంలోనే మృతి చెందింది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని గతంలో రైతులు విద్యుత్ అధికారులను కోరినా కూడా వారు పట్టించుకోక పోవడంతోనే ఈ దుర్ఘటన చోటు చేసుకుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎద్దు మృతి చెందినందున తమకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు దాట్ల మల్లయ్య విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లకు చుట్టూ కంచె ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని కొండపాక రైతులు కోరుతున్నారు.

# దత్తత ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహ నుండి పిల్లలను దత్తత తీసుకున్న దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం కలెక్టరేట్లో దత్తత ఉత్తర్వులు అందజేశారు. శిశు గృహ నుండి ఐదుగురు మగ శిశువులను, నలుగురు ఆడ శిశువులను వరంగల్,సిద్దిపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, నల్గొండ జిల్లాలకు చెందిన పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకున్నారు. వీరందరికీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులు ఇచ్చారు. కోఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అది కారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కక్రసబిత, డిసిపిఓ పర్వీన్, సిడబ్ల్యు సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్విని, సోషల్ వర్కర్ రాజేష్, రమాదేవి పాల్గొన్నారు.

# భారతదేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుంది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుందని, భారత ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ పథకాల ద్వారా ఉపాధి రేటు గణనీయంగా పెరిగిందని, దేశాన్ని, పౌరులను అన్ని విధాలుగా స్వతం త్రంగా, స్వావ లంబనగా మార్చడమే లక్ష్యంగా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ దిశలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజ్ఞాభారతి రాష్ట్ర ఉపా ధ్యక్షులు, సమాలోచన రాష్ట్ర కన్వీనర్, ప్రజ్ఞా ప్రవాహ కేంద్రీయ కార్య సమితి సభ్యులు మామిడి గిరిధర్ అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు స్వదేశీ, గ్లోబలైజేషన్ అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడానికి ప్రారంభించిన మేకిన్ ఇండియా లాంటి కార్యక్రమం స్వావలంబి వైపు భారత్‌ను ముందుకు తీసుకెళ్లడంలో, వికసిత్ భారత్ యొక్క దృక్పథాన్ని నెరవేర్చడంలో కీలక పాత్ర



పోషిస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మార్కెటింగ్ ప్రొఫెషనల్, మీడియా స్ట్రాటజిస్ట్ సురేష్ కొచ్చిటిల్, నేషనల్ లిస్ట్ హబ్ సీఈవో అవునూరి సాయి కృష్ణలు మాట్లాడుతూ పెట్టు బడి, ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశీయ తయారీని రంగాన్ని గణనీయంగా పెంచుకోవచ్చ న్నారు. ఆ దిశగా నేటి ప్రభుత్వం ముఖ్యమైన కీలక రంగాలపై దృష్టి సారించిందని, తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లాంటి విధానాలతో ముందుకు కొనసాగుతూ, భారత దేశం యొక్క ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచడం లక్ష్యంగా ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. స్వయం సమృద్ధి, దిగుమతుల తగ్గింపు, దేశీయ ఉత్పత్తి వృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఆత్మనిర్భర్ భారత్ అవకాశాల అంతరంగాన్ని సృష్టిస్తుందన్నారు. కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళా కన్వీనర్ చెల్మెడ రాజేశ్వరరావు మాట్లాడు తూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారి శ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో, చేతితో తయారుచేసిన అద్భుతమైన వస్తువులు మొదలు కొని, తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు. విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను మేళాలో ప్రద ర్శించడం జరుగుతుందన్నారు. సెమినార్ సభా ధ్యక్షులు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ సి. ఎ. నిరంజనాచారి,వి హెచ్ పి ప్రాంత టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడారు. మధ్యాహ్నం జరిగిన మెడికల్, ఫార్మసి, నర్సింగ్ విద్యార్థుల సెమినార్ కార్య క్రమానికి అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు మామిడి గిరిధర్ హాజరై మాట్లాడారు. భారత దేశ వైద్యవృత్తి గొప్పదనాన్ని వివరించారు. అను సరించాల్సిన విధానాలను, సూచనలను విద్యా ర్థులకు తెలియజేశారు. సాయంత్రం వేళ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ వైద్యులచే సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మానస ఆధ్వర్యంలో చేపట్టారు.

# అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అక్రమాలు చేసుడు తప్ప ఏమీ తెలువది నీకు

## - బిఆర్ఎస్ నాయకులు మాట్ల మధు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాట్ల మధు మాట్లాడుతూ నిన్నటి రోజు కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్‌లో మాట్లాడిన మాటలు ఖండిస్తూ,బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తే బెదిరింపు రాజకీయాలు చేస్తూ అసత్య ఆరోపణ చేస్తారా, అన్యాయాలు అక్రమాలను బయట పెడితే రోడ్డుమీద తిరగరు,అగ్రికల్చర్ కాలేజీ విషయం లో నా కుటుంబ సభ్యులకు అక్రమంగా ఒక గుంట భూమి వచ్చిన చెప్పులు మెడలో వేసుకొని తిరుగుతా, ధైర్యం ఉంటే రేపు అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వచ్చి నిరూపించు.అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అక్రమాలు చేసుడు తప్ప ఏమి తెలువది నీకు, పది సంవత్సరాలుగా సర్పంచ్ గా చేసిన వార్డ్ మెంబర్ గా గెలవని నువ్వా నా గురించి మాట్లాడేది,నీ బాగోతాలు



బయట పెడితే బయట తిరగవు, మీ పార్టీ నాయకుడు మృత్యుంజయం ప్రమోషన్లు, జాబులు ఇప్పిస్తానని బడుగు బలహీన వర్గాల ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేస్తే బాధితులకు న్యాయం చేయాలని అడిగితే మాపై వ్యక్తిగత అసత్య ఆరోపణ చేస్తారా,బిఆర్ఎస్ పార్టీకి వస్తానని డబ్బులు అడిగి మా కేటీఆర్ తో పని చేసుకోలేదా నువ్వు, నువ్వు భయపడితే మీ నాయకులు భయపడతారు కావచ్చు మేము కాదు, మీ అక్రమాలు మేం బయటపడితే నిన్ను బట్టలిప్పించి కొట్టే రోజులు వస్తాయి, నువ్వు మా గ్రామానికి వచ్చి మాట్లాడు లేదంటే ప్రెస్ మీట్ పెట్టి అర్హత నీకు లేదు, మీ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి దళితుల భూమి గుంజుకొని అక్రమంగా 30 మందికి రిజిస్ట్రేషన్ చేసిండు నిరూపిస్తా మా ఊరికి రా, జిల్లెల్ల క్రాసింగ్ లో ఉన్న దళితుల అసైన్ భూములు మీద ఆర్టిఐ వేస్తూ అధికారుల సంతకాలు లేవంటూ డబ్బులు వసూలు చేసింది వాస్తవం కాదా,నువ్వు రేషన్ షాపులో మంజూరులో డబ్బులు దోచుకున్న సంగతి అందరికీ తెలుసు. మరోసారి మా నాయకుడిపై మాపై అసత్య ఆరోపణ చేస్తే సహించం.ఈ విలేకరుల సమావేశంలో సిలివేరి చిరంజీవి,మాజీ సర్పంచ్ కొయ్యాడ రమేష్, కుర్మరాజు,బండి జగన్,నక్క కొమరయ్య,గుండు ప్రేమ్ కుమార్,నక్క రవి,ఇమ్మినేని అమర్ రావు,అవధూత మహేందర్,రాగి పెల్లి కృష్ణ రెడ్డి, మల్లారపు నరేష్,పర్కపల్లి తిరుపతి,జీవన్,రమేష్, అఫ్రోజ్,పరశురాములు,శ్రీను, మహేష్,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఘన స్వాగతం పలికిన ప్రిన్సిపల్

**సూర్య తంగళ్లపల్లి**



తంగలపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని జరుపుల సునీత,76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని కళాశాలకు వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జయ మాట్లాడుతూ ఎన్ సీసీ క్యాండెట్లకు రిపబ్లిక్ డే క్యాంపులో పాల్గొనడం అనేది ఉన్నత లక్ష్యంగా భావిస్తారు. కళా శాలలో ఎన్సిసి ప్రారంభించిన తర్వాత రెండవ బ్యాచ్‌లోనే కళాశాల విద్యార్థి ని రిపబ్లిక్ డే క్యాంపుకు సెలెక్ట్ అయి పాల్గొన్నందుకు అభినందనలు తెలు పుతున్నానని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహానా ఇఫ్ఫత్ హర్షం వ్యక్తం చేశారు.ఎన్ సి సి. పిఐ స్టాఫ్ జి. రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని జరుపుల సునీత ఆర్ డి సి వరకు వెళ్లడం కోసం చాలా కష్టపడిందని, మూడు నెలల్లో ఎంతో శ్రమించి 10 క్యాంపులను పూర్తి చేసుకొని జూని యర్ అండర్ ఆఫీసర్ ర్యాంకును సాధించిందని తెలిపారు.ఎన్సిసి కేర్ టేక ర్ శ్రీకల మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలోని డైరెక్టర్ నుండి 123 మందిలో సిరిసిల్ల జిల్లా నుండి విద్యార్థిని జరుపుల సునీత ఎంపిక అయిం దని తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు వినోద చందు నాయకులు తమ కూతురు రిపబ్లిక్ డే పరేడ్ వేడుకల్లో పాల్గొన్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.అధ్యాపక బృందం విద్యార్థులు సునీతకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాషా దినోత్సవం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆంగ్ల భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఆంగ్ల ఉపాధ్యాయులు సుల్తాన్ శ్రీనివాస్‌ను విద్యార్థులు శాలువాతో సన్మానించారు. ఈ సంద ర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది మాట్లాడే భాష ఆంగ్ల భాష అని అమెరికా తర్వాత భారత దేశంలోనే ఎక్కువ మంది ఇంగ్లీష్ మాట్లాడతారని అన్నారు.ప్రాపంచిక దృక్పథాన్ని అర్థం చేసుకో వడానికి ఇంగ్లీష్ ఎంతగానో దోహదపడుతుందని, దేశంలోని సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలను ప్రభావితం చేస్తుందని, ప్రపంచంలోని ఎన్నో దేశాలతో సంబంధాలు పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు.విద్యార్థులు ఆంగ్లం పట్ల భయం వీడి సులువుగా నేర్చుకోవాలని కోరారు.అంతకుముందు సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.'చిన్నారి అన్విక' సరోజినీ నాయుడు వేషధారణలో అలరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారాణి, ప్రేమ్ సాగర్, బలరాం నాయక్, రవి నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత కోకిల జయంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి వేడుకలను గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ సరోజినీ నాయుడు 13 ఫిబ్రవరి 1879 జన్మించి 2 మార్చి 1949 భారత కోకిల నైటింగేల్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందినారు.ఈమె స్వాతంత్ర్య సమరయోధురాలు కవయిత్రిగా సరోజినీ దేవి 1925 డిసెంబరులో కాన్పూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకి తొలి మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరుగా కూడా పనిచేశారు అని సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథము రాలిగా నిలిచి పలువురి ప్రశంసలందుకుంది అని ఈమె 13 సంవత్సరాల వయసులోనే ది లేడి ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసిందిఅని సరోజినీదేవి హైదరాబాదులో జన్మించింది అని సరో జినీ నాయుడు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో మహాత్మాగాంధీతో పాటు పాల్గొన్నది.అని చదువు పూర్తయిన తర్వాత 19 సంవత్సరాల వయసులో గోవిందరాజులతో వీరికి కందుకూరి వీరేశలింగం పంతులు సమక్షంలో కులాంతర వివాహము జరిగింది అని నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారు వారు జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, మేకల పద్మ, న్యాతరి నాగమణి, చింతల హరిష్మా, యాస నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి సమాజంలో చదువులకు ఇస్తున్న ప్రాముఖ్యత క్రీడలకు ఇవ్వడం లేదు

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్

**సూర్య తంగళ్లపల్లి**



సారంపల్లి గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపు వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్.పోటీల్లో విజేతగా నిలిచిన తంగళ్ళపల్లి,బద్దెనపల్లి గ్రామాల క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సిం గమ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్.ఈ సందర్భం గా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తంగళ్ళపల్లి లో ఆర్చరీ అకాడమీ ఏర్పా టు కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ కూడా పంపమని,నేటి సమాజంలో చదువులకు ఇస్తున్న ప్రాము ఖ్యత క్రీడలకు ఇవ్వడం లేదునీ, క్రికెట్ క్రీడలో రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా ఎదిగి జిల్లా పేరును ఉన్నత స్థానంలో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు, కిషన్,గంగారం,నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిర పూజారికి నివాళులర్పించిన భారత్ సురక్ష సమితి

**సూర్య జగిత్యాల అర్బన్**



అయోధ్య రామ మందిర ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ మృతి బాధా కరమని భారత్ సురక్ష సమితి నాయకులు అన్నారు. జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద గురువారం పూజారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సత్యేంద్ర దాస్ మహారాజ్ మరణం అత్యంత విచారకరం అని ఆధ్యాత్మిక ప్రపంచానికి ఆయన మృతి తీరని లోటని అన్నారు. శ్రీరాముడు ఆయన పాదాల వద్ద స్థానం కల్పిం చాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఆయన జీవిత మంతా రామ్) లల్లా పాదాల వద్దే గడిచిందని గుర్తు చేశారు. సత్యేంద్ర నాథ్ సద్గుణవం తుడని శ్రీరామ మందిర ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్య క్షులు ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లూ, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరెందులా శ్రీనివాస్,బాషెట్టీ ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, బషెట్టీ దుబ్బరజము, గధసు భూమన్న, మహేష్ సంపత్ రావు, రామచంద్రం, కొత్తకొండ బాలన్నా, శ్రీహరి, శ్రీనివాస్ రావు, కిషన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# కోల్ బెల్ట్ ఏరియాలో సుడిగాలి పర్యటన చేసిన సిఅండ్ఎండి

- కార్మిక చైతన్య యాత్ర పేరిట కార్మికులతో మమేకం
- గైర్హాజరు చేస్తే ఉపేక్షించబోమని స్పష్టీకరణ
- మస్టర్ పడి బయట తిరిగితే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు
- మహిళా శక్తిని సద్వినియోగం చేసుకుంటామంటూ ప్రకటన
- 136 ఏళ్ల చరిత్రలో తొలిసారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3, ఏపిఎ, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలలో సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ సుడిగాలి పర్యటన చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్కే 7 ఇంక్లైన్, ఆర్కే న్యూ టెక్, ఆర్కే 6 ఇంక్లైన్, ఆర్కే 5 ఇంక్లైన్, ఎస్సారెస్పీ సీహెచ్పీ, శ్రీరాంపూర్ ఓసీ, ఆర్కే న్యూటెక్ భూగర్భ గని సందర్శన, మందమర్రి డివిజన్ లో కేకే-5 ఇంక్లైన్, కాసిపేట గని, కాసిపేట -2 ఇంక్లైన్, కేకే ఓసీ, ఇందారం ఉపరితల గని, ఇందారం 1ఏ భూగర్భ గని, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, మందమర్రి జీఎం కార్యాలయం సందర్శన, శాంతిఖని గని, బెల్లంపల్లి ఏరియా లో గోలేటి సీహెచ్ పీ, ఖైరిగూడ ఉపరితల గని, అర్థరాత్రి 12.25 గంటలకు ఖైరిగూడ ఉపరితల గని వద్ద మొక్కలు నాటడం, రామగుండం -1 ఏరియా లో జీడీకే-11 ఇంక్లైన్, జీడీకే -ఓసీ-5 ఇంక్లైన్, ఆర్జీ-1 జిఎం కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులు, రామగుండం -2 ఏరియాలో ఓసీ-3 ఉపరితల గని, రామగుండం-3 ఏరియా లో ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో, ఏపిఎ ప్రాజెక్ట్ అడ్రియాల గనిలో పర్యటించారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ మాట్లాడుతు సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమ కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయం పెంచాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు.నిర్దేశిత, రక్షణతో కూడిన మెరుగైన ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ఉద్యోగులకు సూచించారు. గుత్తేదారుల యంత్రాల కన్నా మెరుగైన యంత్రాలు, అనుభవం కలిగిన ఉద్యోగులు ఉన్న మనం వారి కంటే అత్యాదిక లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పిపి), జిఎంలు డి.లలిత్ కుమార్ (ఆర్జీ-1), బండి వెంకటయ్య(ఆర్జీ-2), నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), దేవేందర్ (మందమర్రి), మునిగంటి శ్రీనివాస్(బెల్లంపల్లి), కె.హెచ్ఎన్ గుప్తా(ఆర్జీ రీజియన్ సేఫ్టీ), డి.భైద్య(జీఎం క్వాలిటీ ఆర్జీ రీజియన్), ప్రాజెక్ట్ ఆఫీసర్ లు జంగేటి రాజశేఖర్(ఓసీపీ-1), సిహెచ్.వెంకట రమణ(ఓసీపీ-2), సుంకరి మధుసూదనరావు (ఓసీపీ-3), కొలిపాక నాగేశ్వర్ రావు(ఏపిఎ), అధికారులు పాల్గొన్నారు.

## బాలల సమస్యల ఫిర్యాదుల కోసం 1098

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బాలల సమస్యలపై ఫిర్యాదులు అందించేందుకు 1098 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం బాలల సంరక్షణ చర్యల పై సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లలో స్పాన్సర్షిప్ కు అర్హులైన పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఎక్కడ చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సమన్వయం చేసుకోవాలని, గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బాలల పై జరిగే లైంగిక దాడులను నివారించేందుకు సంబంధిత వ్యవస్థలతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాల కార్మికులు లేని జిల్లాగా పెద్దపల్లిని తీర్చిదిద్దాలని ఇటుక బట్టీ లలో పని చేసే పిల్లలు గుర్తించి వారికి విద్య అదే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లల ద్వారా జరిగే భిక్షాటన వివరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు ఎక్కడైనా కనబడితే 1098 కు ఫోన్ చేసి వివరాలు అందించాలని అన్నారు. అనాథ పిల్లలను బాల సదనంలో చేర్పించ వచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే కుష్టి వ్యాధి నివారణ

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కుష్టు వ్యాధిపై సరైన అవగాహన ఉంటే వీలైనంతవరకు నిర్మూలించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి పేర్కొన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా మహాత్మా గాంధీ వర్ధంతి రోజైన జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి అవగాహన పక్షోత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా చివరి రోజు ముత్తారం పీ హెచ్ సి లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పి హెచ్ సి పరిధిలోని కుష్టు వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి మైక్రో బాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల కలుగుతుందని ఈ వ్యాధి ముఖ్యంగా నరాలను చర్మాన్ని ప్రభావితం చేస్తుందని తెలిపారు. వ్యాధిని ఆరంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. కుష్టి వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అవగాహనతోనే అరికట్టవచ్చని అన్నారు. శరీరం పైన తెల్లని రాగి మచ్చలు కలిగి ఉండి స్పర్శ కోల్పోయి ఉన్నట్లయితే లక్షణాలు ఉన్నట్లుగా గుర్తించి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించాలని అన్నారు. వ్యాధిపై అపోహలను వీడనాడాలని సూచించారు. 2027 సంవత్సరం నాటికి కుష్టి వ్యాధి రహిత భారత దేశంగా ఏర్పడడం కోసం ప్రజలందరూ వ్యాధిపై సరైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమము లో లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్, పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరేందర్ రావు, డిపిఎమ్ఓలు సువార్త, రమేష్, దేవి సింగ్, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్య అధికారులు

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట-2 ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకులు రవీంద్ర నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణలు ఆకస్మిక తనిఖీ చేసినారు.గర్భిణీలకు, చిన్న పిల్లలకు మహిళలకు అందుచున్న సేవలు వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు పరిశీలించి వైద్య సిబ్బంది పని తీరును ప్రశంసించారు. ఆరోగ్య కేంద్రానికి సంబందించిన వివిధ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య సేవల కోసం వచ్చే వారికి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి పలు సలహా సూచనలు వైద్య సిబ్బందికి తెలియజేసినారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేసినారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రజా ఆరోగ్య సంచాలకులు రవీందర్ నాయక్ని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి చందునాయక్, డీపీవో స్వామి, వావిలాల మెడికల్ ఆఫీసర్ రాజేష్, మహోన్నత పటేల్, శ్యామ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, మంజుల, రజిత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగల అరెస్టు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పిర్యాది వాస తిరుపతి నివాసం సుభాష్ నగర్ కరీంనగర్ తేది: 04-10-24 రోజున మధ్యాహ్నం తన తోటి ఉద్యోగిని రైల్వే స్టేషన్లో ట్రైన్ ఎక్కించడానికి వెళ్లి తన మోటార్ సైకిల్ రైల్వే స్టేషన్ నందు పార్కింగ్ ప్లేస్‌లో నిలిపి తన స్నేహితుడిని ట్రైన్ ఎక్కించి తిరిగి వచ్చి చూసేసరికి తన మోటార్ సైకిల్ లో గుర్తు తెలియని దొంగలు దొంగలు ఇచ్చినట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగింది. విచారణలో భాగంగా సిఐ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఏరియాలో చుట్టుపక్కల ప్రాంతాలలో పకడ్బందీగా నిఘా పెట్టి విస్తృత తనిఖీలు చేస్తుండగా ఈరోజు అనగా తేదీబీ 13-02-25 ఉదయం అందాజా ఎనిమిది గంటలకు మెట్ పల్లికి చెందిన నిందితులు షేక్ మదర్ పవన్ కుమార్ అనువారలు దొంగలించిన మోటార్ తో సైకిల్ తో సహా, మరో మోటార్ సైకిల్ దొంగతనం చేయుటకు రైల్వే స్టేషన్‌కి వస్తూ అపోలో రిచ్ హాస్పటల్ వద్ద వాహన తనిఖీల్లో దొరికినారని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 16న నాగర్ కర్నూల్ లో సగర శంఖారావం

**సూర్య, వీణవంక**

తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో 16న నాగర్ కర్నూల్ లోని జిల్లా పరిషత్ మైదానంలో నిర్వహించతలపెట్టిన సగర శంఖారావం విజయవంతం చేయాలని తెలంగాణ సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా కోశాదికారి కాటిపెల్లి కుమారస్వామి సగర కోరారు. స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు పాలకులు మనల్ని గుర్తించకపోవడం చాలా శోచనీయమని పేర్కొన్నారు. కావున ఈ బహిరంగ పాలకులకు కనువిప్పు కలిగేలా ప్రతి సగరుడు స్వచ్ఛందంగా కదలిరావాలని కోరారు. ఈ బహిరంగ సభ ధ్వారా అన్ని రాజకీయ పార్టీలకు కనువిప్పు అయ్యే విధంగా సగరులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సగరులను బిసి-డి నుండి బిసి-ఏ లోకి మార్చాలని, సగర ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా మార్చాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 59ను సవరణ చేసి సగరులకు రిజర్వేషన్స్ సంఖ్య పెంచాలని, స్థానిక సంస్థలలో సగరులకు అధిక సీట్లు ఇవ్వాలని రాజకీయ పార్టీలను కోరారు. అలాగే కార్మిక సంక్షేమ మండలి ఏర్పాటు చేసి సగరులను చైర్మన్‌గా నియమించాలని, బిసిల పాలిట శాపంగా మారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను సవరించాలని డిమాండ్ చేశారు.

## మహిళలకు అధిక రిజర్వేషన్లు అమలు చేయాలి

- ప్రజాస్వామ్యంలో మహిళల పాత్ర చాలా గొప్పది

**సూర్య కొత్తపల్లి**



జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు అధిక శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జననం నీవే, గమనం నీవే, సృష్టివి నీవే,కర్తవు నీవే,కర్మవి నీవే, ఈ జగమంతా నీవే, అని మహిళలను కొనియాడారు. వారి సేవలు సమా జానికి ఎంతో గాను ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పూర్తయిన 42 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన 42 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయింది. దీంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా కోయ శ్రీ హర్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రభుత్వ ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తున్నారు. గురువారం కలెక్టర్ నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాంగణంలో మరో 42 పడకల ఆసుపత్రి భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. నూతన భవనంలోకి డయాలసిస్ యూనిట్ తరలింపు కోసం అదనపు స్పేస్ అవసరం పడుతుందని, దీనికోసం చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీలలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ వాసుదేవ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర చిట్ ఫండ్స్ ప్రయివేట్ లిమిటెడ్, అక్షర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్

# ఆస్తులను అటాచ్‌మెంట్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**05 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ డిపాజిటర్ల రక్షణ చట్టం, 1999 (చట్టం నం. 19 ఆఫ్ 1999) సెక్షన్ 5 కింద, అక్షర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్" ద్వారా సంపాది ంచబడిన స్థిరాస్తుల అటాచ్‌మెంట్ చేయాలని గతంలో డీజీపీ సీఐడీ హైదరాబాద్ తెలంగాణ ద్వారా ప్రభుతాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ కోరినారు.కేసుల వివరాలను పరిశీలించిన అనంతరం బాధితులకు న్యాయం చేయటం కోసం (As per GO Rt No. 101 of Home (Passports) Department, dt. 07-02-2025 of Spl. Chief Secretary, Secretary to Government, Hyderabad) "అక్షర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్" డిపాజిటర్స్ చెల్లించిన డబ్బుల ద్వారా అక్రమంగా సంపాదించబడిన కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిర గ్రామ పరిధిలోని 11 కోట్ల 50 లక్షల విలువ చేసే 50 ఎకరాల భూములు, కరీంనగర్ రామడుగు మండలం వెలిచాల గ్రామ పరిధిలోని 2 కోట్ల 70 లక్షల



66 వేల 600 రూపాయల విలువ చేసే సర్వే నెంబర్ 129/A ,130/A, 24,606 చదరపు గజాల స్థిరాస్తుల మొత్తంగా 14కోట్ల 27లక్షల 66 వేల 689 రూపాయల ఆస్తులను (నిందితులు విక్రయించుటకు వీలులేకుండా జప్తు చేస్తూ) అటాచ్‌మెంట్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినారు.కరీంనగర్ రాజీవ్ చౌక్ లోని "అక్షర చిట్ ఫండ్స్ ప్రయివేట్ లిమిటెడ్, అక్షర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్" అనేక మందిని సభ్యులుగా చేర్చుకుని వారు చెల్లించిన చిట్ డబ్బులు, వారినుండి వసూలు చేసిన డబ్బులకు అధిక వడ్డీ ఆశ చూపుతూ అనేక మంది ఉద్యోగస్తులను, విశ్రాంత ఉద్యోగులను మోసం చేసి వారి ద్వారా సేకరించిన సొమ్ముతో పలు చోట్ల భూములను కొనుగోలు చేసి సొంత ఆస్తులను కూడబెట్టుకుని, సభ్యుల డబ్బు తిరిగి చెల్లించమని అడిగితే, బాధితులకు తిరిగి డబ్బు ఇవ్వకపోగా అర్ధాంతరంగా వారి సంస్థలను మూసివేసి సభ్యులను మోసగించినందుకు పైన తెలిపిన ఆరుగురి నిందితులపై గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో అక్షర చిట్ ఫండ్స్ మరియు అక్షర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల చైర్మన్ తో సహా మరో ఐదుగురు డైరక్టర్ల పైన మొత్తం ఆరుగురు నిందితులపై ఏ1. హన్మకొండ వడ్డేపల్లి ఎస్బిహెచ్ కాలనీ కి చెందిన పేరాల శ్రీనివాస రావు, ఏ2. హన్మకొండ వడ్డేపల్లి ఎస్బిహెచ్ కాలనీకి చెందిన పేరాల శ్రీ విద్య, ఏ3. హన్మకొండ గోపాలపూర్‌కి చెందిన సూరనేని కొండలరావు, ఏ4. హన్మకొండ ఖాజీపేట్ విష్ణుపురి కి చెందిన పుప్పాల రాజేందర్, ఏ5. అలువుల వరప్రసాద్, ఏ6. గౌనె రమేష్ గత సంవత్సరం ఫిబ్రవరి నెల యందు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు పలు చట్టాలు మరియు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు కాబడి గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో అరెస్ట్ చేయబడి రిమాండు కాబడ్డారు.

## ఇదేళ్లలో సహకార సంఘాల ద్వారా మెరుగైన సేవలు

**- కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య గంభీరావుపేట**



సహకార సంఘ సభ్యులు రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గత ఐదేళ్లలో నిరంతర సేవలు అందించామని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఏర్పాటు చేసుకున్న సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు మాపై ఉంచిన విశ్వాసం నమ్మకంతో బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని ఐదేళ్లలో మెరుగైన సేవలు అందించామని అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నెల రోజుల్లోనే కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిందని దానిని అధిగమించి రైతులకు సహకార సంఘాలు నిరంతర సేవలు అందించాయని అన్నారు. గ్రామాల్లో రైతులకు విత్తనాలు ఎరువులు అందించాలన్న ఉద్దేశంతో సంఘ పరిధిలో గోదాములు నిర్మించుకున్నామన్నారు. నానో యూరియా డిఏపి ని మన గ్రామాల్లో అందుబాటులోకి తీసుకువచ్చామని మన సంఘం ద్వారా రెండు డ్రోన్లు కొనుగోలు చేసి ఎకరానికి రూ.350 చొప్పున పిచికారి చేస్తున్నామని కొండూరు రవీందర్ రావు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా సంఘ పరిధిలో ఏం స్వస్తు ద్వారా రైతుల ఆరోగ్య పరీక్షలకు క్లినిక్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గత ఐదేళ్లలో రైతులకు సేవలందిస్తూ సంఘ ప్రయోజనాలు పెంచుకున్నామని అన్నారు. సంఘ డైరెక్టర్లు చైర్మన్లు పదవులు చేపట్టి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శాలువాలతో ఘనంగా కొండూరి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామాంజనేయ గౌడ్, బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, సీఈవో రాజిరెడ్డి, సలహాదారు సత్యం రావు, డైరెక్టర్లు కృష్ణారెడ్డి, రాజిరెడ్డి బీమ్లా రాజిరెడ్డి, దేవారెడ్డి, మురళి,రాజా వీర్, రైతులు సురేందర్ రెడ్డి, దయాకర్ రావు, రాజిరెడ్డి, ఎడబోయిన రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ టౌన్**



నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక న్యాయం సామాజిక సేవ కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షులు జెట్టిపాల్లీ అనీల్ కుమార్ అధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవము సందర్భముగా వాగ్దేవి డిగ్రీ అండ్ పిజి కళాశాల ముకరముపుర కరీంనగర్ లో మానవ హక్కుల అవగాహన మరియు ఆంటీ డ్రగ్స్ సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ముందుగా డా.బి. ఆర్. అంబెద్కర్ ఫోటోకు పూలతో నివాళ్లు అర్పించటము జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫౌండర్ మంగళంపల్లి హుస్సేన్, డా. గంగాధర్ , పురెళ్ల రాజా శేఖర్,శ్రీరాము నవీన్, యువజన సంఘలా అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ కమిటీ నాయకులు ఉపాధ్యక్షులు తడగొండ ప్రవీణ్, ట్రెజరీ శనిగరపు సురేష్, సంయుక్త కార్యదర్శి లు కోతూరి శ్యామ్ సుందర్, సవణపల్లి శరత్ బాబు, సభ్యులు మాచర్ల దివ్య, కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులు జే. నాగరాజును,గంగాధర మండల అధ్యక్షులు గంగాధర సురేష్, చొప్పదండి మండల అధ్యక్షులు దీకొండ రమేష్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

**సూర్య హుజురాబాద్**




భారత కోకిల సరోజినీ నాయుడు 146వ జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సరోజినీ నాయుడు జయంతిని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆంగ్ల దినోత్సవంగా ప్రకటించింది. జాతీయ మహిళా దినంను పురస్కరించుకొని పాఠశాలలో సాంస్కృతిక, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతుల అందజేశారు. సరోజినీ గొప్పతనాన్ని ఈ సందర్భంగా పిల్లలకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రోజా, ఉపాధ్యాయులు అర్చన, అవస్తి, శ్రీనివాస్, పలకల ఈశ్వర్ రెడ్డి, స్వామిరావు, విజయ, మాధవి లత, శ్రావణి, జమున, కందుకూరి శోభరాణి, మ్యాక రాములు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో ఘనంగా మహాలింగార్చన

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక మహాలక్ష్మి ఆలయ ఆవరణలో శివదీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రోజున మహాలింగార్చన కార్యక్రమమును శివ భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివదీక్ష పరులు దంపతులతో కలిసి అర్చన కార్యక్రమంలో పాల్గొనే ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజరాజేశ్వరి స్వామి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించగా లింగార్చన కార్యక్రమము భజన సంకీర్తనల మధ్య ఘనంగా జరిగింది. ఈ




కార్యక్రమంలో మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ బావ శెట్టి భాస్కర్ కమిటీ సభ్యులు శివదీక్ష పరులు అవేర్నేని సతీష్,పిట్టల బాబు, లింగాల శ్రీనివాస్, లింగాల తిరుపతి, తిరుమలు, శివ భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు డిఫాల్ట్ డబ్బులను మార్చి 31లోగా చెల్లించాలి

**- తీసుకున్న ధాన్యానికి 10% బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాల్సిందే**

**- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



డిఫాల్ట్ డబ్బులను మార్చి 31 లోగా మిల్లర్లు చెల్లించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత ఆదేశించారు. ఈ నిబంధనను మిల్లర్లు కచ్చితంగా పాటించాల్సిందేనని సూచించారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు, డిఫాల్ట్ అయిన మిల్లర్లతో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత సమీక్ష నిర్వహించారు. 2019-2020 నుండి 2023-2024 సంవత్సరంలో డిఫాల్ట్ అయిన మిల్లర్లు 25% తో కలిపి మార్చి 31 తేదీలోగా డిఫాల్ట్ అయిన డబ్బులను ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించారు. డబ్బులు చెల్లించే విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఖరీఫ్, 2024-25 సంవత్సరం దించుకున్న ధాన్యానికి సంబంధించి 10% బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు. డిఫాల్ట్ అయిన మిల్లర్లకు ఇదే చివరి అవకాశం అని, స్టేట్ పుల్ బియ్యం పెట్టుకునేందుకు చివరి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను ఎప్పటికప్పుడు పాటించాలని, నిబంధన పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మిల్లర్లు వ్యవహరించాలని సూచించారు ఈ సమావేశములో డిస్టిక్ మేనేజర్ సివిల్ సప్లై డిఎస్ఓ, సివిల్ సప్లయ్ అధికారులు పాల్గొన్నారు.

## రంగరాజన్ పై దాడిని ఖండించిన రాజన్న ఆలయ అర్చకులు

**సూర్య వేములవాడ**



రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడిని రంగరాజన్ పై దాడిని వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయ అర్చకులు, ఆలయ యూనియన్ సభ్యులు ఖండించారు. ఈ సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ యూనియన్ సభ్యులు గురువారం ప్రధాన అర్చక ఈశ్వరిగారి సురేష్, ఉప ప్రధాన అర్చక ఆలయ యూనియన్ ఉపాధ్యక్షులు చంద్రగిరి శరత్, గోపన్నగారి చందు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభు త్వం చూడాలని, ఆలయ అర్చకులకు రక్షణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీధర్,అర్చక స్వాములు, ఏఈఓ శ్రావణ్, ఆలయ పర్యవేక్షకు వరి నరసయ్య,జనరల్ సెక్రటరీ కే.శ్రీనివాస్ ఉన్నారు.

## 10 వ తరగతి ఇంటర్నల్ మార్క్స్ పరిశీలన

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని ఇల్లంతకుంట, వల్లంపట్ల గ్రామాల్లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10 తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ లను మండల విద్యాధికారి సి హెచ్ శ్రీనివాస్ గౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. బుధ వారం ఆయా పాఠశాలల్లో ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ బృందం వల్లంపట్ల హెచ్ ఎం. డి. గోవర్ధన్, వల్లంపట్ల స్కూల్ అసిస్టెంట్ వంశీధర్ రెడ్డి, దాచారం పాఠశాల స్కూల్ అసిస్టెంట్ టి. నరేందర్ రెడ్డి, లు పాఠశాలలో ని విద్యార్థుల పరీక్షల ఇంటర్నల్ మార్క్స్ ను పరిశీలన చేసి తగు విషయాల పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వి. మహేష్ చంద్ర, ఎస్. మధుసుధన్ రావు, మంజుల, ప్రదీప్ రెడ్డి, ఎం.పుష్పలత, కవిత,సునీత, సంపత్ రావు, సత్తయ్య, ఫయాజ్, సుజాత దేవిలు వున్నారు.

# కెసిఆర్ పై బురద చల్లింది చాలు-రైతులను ఆదుకో

## - సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ మాజీ ఎంపీ వినోద్ కుమార్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు కేసిఆర్ పై బురద చల్లింది చాలు, ఇకమీదట రైతులను ఆదుకునే పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ మండిపడ్డారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాధకులు,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను విమర్శించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులకు ఇప్పటికీ యూరియా అందుబాటులో లేదని, వచ్చే పంట కాలానికి సాగునీరు అందుతుందో లేదో అన్న భయంలో రైతులు ఉన్నారన్నారు. వ్యవసాయంలో పెట్టుబడి పెట్టేందుకు రైతులు భయపడుతున్నారని వెల్లడించారు. తమ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డ నుండి ఎత్తిపోతల ద్వారా మాత్రమే ఎండాకాలంలో సాగు, త్రాగు



నీరు వచ్చే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి మాత్రం మేడిగడ్డ నుండి ఎత్తిపోతలను ఇప్పటికీ ప్రారంభించలేదని వినోద్ కుమార్ విమర్శించారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎన్నడూ కట్టని ప్రాజెక్టులను బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో నిర్మించామని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో చాలా జిల్లాలకు సాగునీరు,తాగునీరు అందించామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డలో చిన్న లోపం వస్తె రిపేరు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ ను బదునాం చేస్తున్నారని విమర్శించారు. మేడి గడ్డ లో ఉన్న ప్రాజెక్ట్ ను రిపేరు చేయకుండా ప్రాణహిత ప్రాజెక్ట్ లో ఉన్న నీళ్ళు ఎత్తి పోస్తూ కేసీఆర్ మీద బురద జల్లుతున్నారని, కాలేశ్వరం ప్రాజెక్ట్ లోకి వస్తున్న నీళ్లను సముద్రం పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మేడిగడ్డ బ్యారేజీని అధికారుల సూచన మేరకు రిపేరు చేయాలని సూచించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టులో లోపం వస్తె 5 వేల కోట్లతో పునః నిర్మాణం చేస్తున్నారని, తెలంగాణలో మాత్రం కెసిఆర్ ను బదనాం చేసేందుకు రేవంత్ రెడ్డి కావాలని మేడిగడ్డను రిపేర్ చేయించడం లేదని ఆరోపించారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా సుందిల్ల ప్రాజెక్ట్ నుండి రైతులకు నీళ్లు అందివ్వాలని ఈ సందర్భంగా వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి,పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొఫెషనల్ కోర్సులతో కామర్స్ విద్యార్థులకు

# అపార ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**సూర్య కొత్తపల్లి......**

డిగ్రీతోపాటు సీఏ, సీఎంఏ, సీఎస్ వంటి ప్రొఫెషనల్ కోర్సులను పూర్తి చేసిన కామర్స్ విద్యార్థులకు ప్రస్తుత వ్యాపార, పారిశ్రామిక రంగాలలో అత్యున్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని మస్కట్ లోని మ్యాజిస్ టెక్నాలజి సర్వీసెస్ సంస్థకు చెందిన కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్ (సీఎంఏ) ప్రభాకర్ తెలిపారు. స్థానిక ఎస్ఆర్ఆర్ అటానమస్ కళాశాలలోని కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం వారు ఏర్పాటు చేసిన కెరియర్ గైడెన్స్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామర్స్ మరియు బీబీఏ విద్యార్థులు డిగ్రీతోపాటు చార్టెడ్ అకౌంటెన్సీ, కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్స్, కంపెనీ సెక్రటరీస్ వంటి ప్రొఫెషనల్ కోర్సులను అధ్యయనం చేయవచ్చని, ఈ కోర్సులను పూర్తి చేసిన వారికి భారతదేశంతో పాటు ఇతర




దేశాలలో మంచి వేతనంతో కూడిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సీఏ, సీఎంఏ, సీఎస్ కోర్సుల లో ప్రవేశం సిలబస్ పరీక్ష విధానం కోర్స్ ఫీజు ఇతర అంశాలను విద్యార్థులకు వివరించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య కే రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సారార్ ఆర్ కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వారి చాప్టర్ కలదని దీనిని డిగ్రీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు కామర్స్ విభాగాధిపతి శ్రీ టి రాజయ్య మరియు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం. మల్లారెడ్డి మాట్లాడుతూ వ్యాపార పారిశ్రామిక సంస్థలు పెరుగుతున్న తరుణంలో ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి అధిక డిమాండ్ కలదని ఇట్టి అవకాశాన్ని కామర్స్ మరియు బీబీఏ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్ శ్రీ టీ రాజయ్య, టీజీసీజీటీఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎం మల్లారెడ్డి ఐక్యుఏసి సమన్వయకర్త హర్జోత్ కౌర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి కామర్స్ అధ్యాపకులు డాక్టర్ ఆర్ రామకృష్ణ డాక్టర్ డాక్టర్ బూర్ల నరేష్ డాక్టర్ కే అర్జున్ , శిరీష, అరవింద్ నర్మద మల్లేశం రాములు, రాజు, విద్య పూర్ణచందర్ అభిలాష్ నాగరాజు శిరీష మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

# ఎమ్మెల్సీ బరిలో లైశెట్టి హరికృష్ణ”

**సూర్య కొత్తపల్లి......**

పట్టభద్రుల సమస్యల ను పరిష్కారానికి కృషి చేయడమే తన ప్రధాన ధ్యేయమని మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి లైశెట్టి హరికృష్ణ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా , జర్నలిస్టు గా ,న్యాయవాది గా పట్టభద్రుల సమస్యల పై తనకు పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు. నేటి విద్యా వ్యవస్థ నిరుద్యోగులను తయారు చేసే కార్మాగారంగా మారిపోయింది” అని ఆవేదన వ్యక్తం చేసిన హరికృష్ణ, ఉన్నత విద్యాసంస్థలను పరిశ్రమలతో అనుసంధానం చేయడం ద్వారా యువతకు విద్య తో పాటు ,ఉపాధికి కావలసిన నైపుణ్యం కల్పించడం తన ప్రధాన ఎజెండాగా పేర్కొన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ అమలు,జూనియర్ న్యాయవాదులకు స్టైపెండ్ , గవర్నమెంట్ ఉద్యోగుల సమస్యలైనా పిఆర్సి , 317 జీఓ పున : సమీక్ష, పట్టభద్రులైన యువత ఉద్యోగం పొందే అంతవరకు నెల నెలా నిరుద్యోగ భృతి, విద్యారంగ మౌలిక వసతులు, సౌకర్యాల మెరుగు కోసం కృషి చేస్తానని తెలిపారు .జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన హరికృష్ణ, వారికి ఇళ్ల స్థలాల పంపిణీ, ఇన్సూరెన్స్ సదుపాయం, వారి పిల్లలకు విద్యా సంస్థల్లో 25% ఫీజు రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం



దృష్టి కి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలైన ఉద్యోగ భద్రత, %జూ×% అమలు వంటి అంశాలపై పోరాడతానని తెలిపారు. ఎమ్మెల్సీగా ఎన్నికైతే, పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించి, వాటి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హరికృష్ణ హామీ ఇచ్చారు. ఆయన తన ఎన్నికల ప్రచారంలో పట్టభద్రులను కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుంటూ, తన ఎజెండాను వివరిస్తున్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా గుండెల్లి కళ్యాణ్ కుమార్

**- జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ప్రకటించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్**

**సూర్య గంభీరావుపేట**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన అధ్యక్షుడిగా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామనికి చెందిన గుండెల్లి కళ్యాణ్ కుమార్ ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు మాట్లాడుతూ సిరిసిల్లలో జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజిలేని పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుండెల్లి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎస్ఎఫ్ఐ ని బలోపేతం చేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, మణిదీప్, దీపక్, రాబిన్సన్, అశ్విని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని రక్షించడమే నిజమైన దేశభక్తి

**సూర్య -కోరుట్ల**

భారత రాజ్యాంగాన్ని రక్షించడమే నిజమైన దేశభక్తి అని అన్నారు. గురువారంకోరుట్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయ ప్రాంగంలో “భారత రాజ్యాంగం – నేటి సమస్యలు”అనే అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జమాతే ఇస్లామీ ఇంద్ జిల్లా ప్రెసిడెంట్ ఇలియాస్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మసుద్ అలీ, గోపం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ కోరుట్ల నాయకులు కొండబత్తిని శ్రీహరి, పిట్టల నారాయణ ముదిరాజ్, “నేటి ఉదయం” ఎడిటర్ బలిజ రాజారెడ్డి, జర్నలిస్ట్ మామిడి రాజు, గన్నారపు శంకర్, సత్యనారాయణ, అడ్వకేట్ ప్రేమసాగర్, ముంబై నాయకులు సూలం బాబురావు, నిమ్మ ముత్యాలరావు, మూలనివాసి మాలజీ, చేన్న విశ్వనాథం, పెద్ద దేవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ వర్తమానంలో దేశ ప్రజల రాజ్యాంగ హక్కులు అధికారాలు అరించబడుతున్నాయని, ప్రశ్నించే గొంతుకలు అణచివేయ బడుతున్నాయి. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌరుల రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణీయ మతోన్మాదం దేశ పౌరుల్ని విడదీసి హత్యకాండలు సాగుతున్నాయి. అయితే నేడు ప్రజల పక్షాన నిటారుగా నిలబడి రాజ్యాంగాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి యని వక్తలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, సమసమాజం పోరాట యోధులు భగత్ సింగ్ లకు నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

**- 20వ తేదీన చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి.అశోక్ అన్నారు. పోతనకాలనిలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించే భారీ నిరసన ప్రదర్శన,సభకు ప్రజలు భారీ ఎత్తున కదిలి జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి అశోక్ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ భూముల్లో యదేచ్ఛగా అక్రమ కట్టడాలు

**- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు - అటువైపు కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు**

**సూర్య ఎల్లారెడ్డి**

అనుమతులు లేకుండా అక్రమంగా ప్రభుత్వ స్థలాలను కొందరు భూకబ్జాదారులు ఆక్రమిస్తున్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా నిర్లక్ష్య ధోరణిలో వాపోతున్నారు. గత ప్రభుత్వాల హాయంలో కొందరి నిరుపేద లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసినప్పటికీ, కొంతమంది నాయకులు పట్టాలు పొందిన వారి నుంచి అక్రమంగా జిరాక్స్ కాపీలను పొంది దౌర్జన్యంగా ప్రభుత్వ స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నప్పటికీ మున్సిపల్ పట్టణంలో, రెవెన్యూ అసైన్డ్ భూమి ఉన్నప్పటికీ అటువైపు రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇంకోవైపు మున్సిపల్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారనీ ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు, అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పట్ల ఆ



ప్రాంత ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజమైన లబ్ధిదారులు ఎన్నోసార్లు అధికారులకు తమ గోడు విన్నవించుకున్న పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం వ్యవహరించడంపై లబ్ధిదారులు లబోదిబోమని వాపోతున్నారు.ఎల్లారెడ్డి మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుండి శివారు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములపై భూకబ్జాదారులు కన్నేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ పరిధిలోని 12 వార్డు పరిధిలోని బిడి కాలనీ పక్కన సర్వే నంబర్ 693 లో లక్షల విలువైన, ప్రభుత్వ భూమి లో ఎలాంటి అనుమతులు లేకుండా అడ్డదారిలో, అధికారుల అండదండలతో ఇంటి, నంబర్లు తీసుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. నిజమైన లబ్ధిదారులకు అనుమతులు ఇవ్వడం లేదని అక్రమార్కులకు రెవెన్యూ అధికారులు ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులకు పలువురు లబ్ధిదారులు సమస్యలను విన్నవించిన పట్టించుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం అక్రమ కట్టడాలపై జిల్లా అధికారులు స్పందించి నిజమైన లబ్ధిదారులకు, న్యాయం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు అధికారులను వేడుకుంటున్నారు.

# ఉద్యమ అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**- మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలి - కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ**

**సూర్య ఎల్లారెడ్డి**

సామాజిక న్యాయం కోసం రిజర్వేషన్ లలో ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ఉండాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోరుతూ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల పాటు సుధీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అని అని మంథని సామేల్ మాదిగ అన్నారు బుధవారం మల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బాల గౌడ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నేతల తో సమావేశం ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు అయినా చట్ట సభ (అసెంబ్లీ)తీర్మానం అయినా



మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి జరిపిన సుధీర్ఘ ఉద్యమ పోరాట ఫలితం, అమరుల త్యాగ ఫలితమేనని తెలియ చేస్తున్నమని అన్నారు సామాజిక స్ఫూర్తి కలిగిన మాదిగ జాతి రిజర్వేషన్ల లో ఎక్కువ అవకాశాలు కోరుకోదని తక్కువ ఇస్తే ఊరుకోదని కూడా గుర్తు చేశారు మాదిగ జాతి మొదటి నుండి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా దక్కాల్సిందేనని అందులో భాగంగానే మాదిగలకు11 శాతం రిజర్వేషన్ కేటాయిం చాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంతి పద్మారావు,కొత్తోల్ల యాదగిరి మాదిగ బట్ట వెంకటరాములుమాదిగ బబ్లూ మహిళా విభాగం నాయకులు సట్టిగారి లక్ష్మి మాదిగ రాజ్యలక్ష్మి, హాజరు కాగా ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు గా రామగల్ల శివానందం మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి సంజీవులు ఉపాధ్యక్షులు మిద్దింటి పోలు,వేరుపుల దావీదు, ప్రధాన కార్యదర్శి బూమి గారి రాజు సహాయ కార్యదర్శి పొట్రగల్ల గంగారాం కోశాధికారి ఏరుపుల మహేందర్ సలహాదారులు గా మానయ్య నడిమి దొడ్డి గంగారాం,సంగయ్య పరువయ్య దేవదాసు లనుఎన్నుకున్నారు

# కుల గణన సర్వేలో సంపూర్ణంగా బీసీలను నమోదు చేయాలి

**- బీసీ సాధికారిత సంఘం నేత పోలాస నరేందర్**

**సూర్య వేములవాడ**

ఈ నెల 16 నుండి 28 వరకు ప్రభుత్వం చేపట్టనున్న కులగణన రీసర్వేలో నమోదు కానీ బీసీలు నమోదు చేసుకోవాలని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోలాస నరేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర కుటుంబ కుల సర్వే నివేదికలో గత ప్రభుత్వ హయంలో జరిపిన సర్వేలో కంటే , ప్రస్తుత సర్వేలో బీసీ జనాభ సుమారు 5 శాతం తగ్గడంతో ఇట్టి సర్వే తప్పుల తడకగా ఉందని, సర్వే పారదర్శకంగా, పటిష్ట వంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగలేదనీ అన్నారు. రాష్ట్రంలోని అన్ని బీసీ కుల సంఘాలు, మేధావులు,నిపుణులు వ్యతిరేకించడం తో సర్వే అసమగ్రంగా జరిగిందని, సర్వేలో చాలా కుటుంబాలు తప్పిపోయాయన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి, జరిగిన తప్పులను సరిచేయుటకుగాను ఈనెల 16 నుండి 28 వరకు సమగ్ర కుటుంబ కులగణన సర్వేను మరొకసారి సర్వే నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా మన్నారు. మళ్లీ చేపట్టనున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో డోర్ లాక్ వలన,వలస వెళ్ళడం వలన, సర్వే సమయంలో ఇతరత్రా పనుల వలన కొందరు ఇంటి వద్ద లేకపోవడం,కొందరు



వివలాలు తెలుటలో నిరాకరించడం వలన తప్పిపోయిన వారి వివరాలతో పాటుగా కిరాయి ఇండ్లలో ఉన్న వారి వివరాలు,రోడ్డు పక్కన గుడిసెలో నివాసం ఉన్న వారి వివరాలు, సంచార జాతుల కులాల వారి వివరాలను తప్పని సరిగా నమోదు అయ్యే విధంగా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు గైకోనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన మాటలను సంపూర్ణంగా నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలిచే పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం సిపిఐ పార్టీ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా షాడో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రంప్ సర్కారు తీరును తప్పుబట్టారు. భారతీయుల పట్ల అగ్రరాజ్యం అమెరికా అంత అమానవియ రీతిలో వ్యవహరించినప్పటికీ ఎలాంటి స్పందన లేకుండా పిరికిపంద వైఖరిని మోడీ ప్రభుత్వం అనుకరించిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణనలో పాల్గొనని వారికి మరొక అవకాశం కల్పించడం న్యాయబద్ధమే నని, తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు లు, రైతుబంధు పడని రైతులకు రైతుబంధు పడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి తమ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తుపై త్వరలోనే తమ వీధి విధానాలను ప్రకటిస్తామని తెలిపారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవే న శంకర్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున నిలబడే అభ్యర్థులను గెలిపించుకొని తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వాలను త్వరగా పూర్తిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోసిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, కదారి సునీల్, కే కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, కోడం స్వామి, ఓదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్సుడ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వేణుగోపాల్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ లైసెన్సుడ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన నలుబాల వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో లైసెన్సుడ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సబ్బని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఎండి. గౌస్, కార్యదర్శిగా రామగిరి విక్రం, కోశాధికారిగా రావుల అరుణ్ కుమార్, ప్రోగ్రాం కన్వీనర్ గా గోపు నరేష్, కార్యవర్గ సభ్యులుగా వెంకటరమణ, నలుబాల సుమన్, కుమార్ లు ఎన్నికయ్యారు.



## రాష్ట్రస్థాయి శ్రీనివాస రామానుజన్ గణిత ఒలింపియాడ్ లో మొదటి ర్యాంకులు కైవసం చేసుకున్న పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇటీవల శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్ లో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, రెండవ లెవల్ లో నిర్వహించిన ఒలింపియాడ్ లో ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి మొదటి,రెండవ మూడవ, నాల్గవ ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు.రాష్ట్రస్థాయిలో అవార్డులు గెలుపొందిన విద్యార్థులలో 9 వ తరగతి కి చెందిన సి.హెచ్.వెంకట మోక్షిత్,కె.అగస్త్య, 8 వ తరగతి కి చెందిన సి.హెచ్. కశ్యప్ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు, 8 వ తరగతి కి చెందిన జె.సాయిరిశిత్, 7 వ తరగతి కి చెందిన బి.సంహిత్ రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు, 9 వ తరగతి కి చెందిన హార్దిక్ గోయల్ రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంకు, 8 వ తరగతి కి చెందిన టి.మన్విత్ రావు రాష్ట్రస్థాయిలో 4 వ ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి. రమణ,వినోద్ రావు, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ , గైడ్ టీచర్ పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ.

**- సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి**

**సూర్య చిగురుమామిడి**

మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన చెంచల సంపత్ అనే యువరైతు చింత చెట్టు పైనుండి పడి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా సంపత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన అనంతరం సంపత్ మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చారు.సంపత్ చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు ఇలా మృతి చెందడం పట్ల చాడ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అదైర్య పడొద్దని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని చాడ వెంకటరెడ్డి హామీ ఇచ్చారు.ఇద్దరు చిన్న ఆడపిల్లలు ఉన్న మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.పరామర్శించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయినీ అశోక్,సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద వవన్, గ్రామ కార్యదర్శి బోయినీ వల్లభాయ్ పటేల్,మాజీ ఎంపీటీసీ పరకాల కొండయ్య,రైతు సంఘం జిల్లా నాయకులు విలాసాగరం అంజయ్య,కార్యవర్గ సభ్యులు బోయినీ సంజీవ్,సూరం ఐలయ్య, తదితరులు ఉన్నారు.

